


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 284 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 20 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :284 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 20 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

## మహిళలంటే ఎవరికి గౌరవం ఉన్నట్లు.. మాకా లేక చంద్రబాబుకా?: జగన్

- అక్కాచెల్లెమ్మలకు 32 లక్షల ఇళ్ల పట్టాలను మా ప్రభుత్వం ఇచ్చింది
- అందులో 22 లక్షల ఇళ్లు సాంక్షన్ చేశాం, 10 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చామన్న జగన్
- నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు ఇచ్చేలా చట్టం తీసుకొచ్చామని వ్యాఖ్య
- అత్యాచారానికి గురైన దళిత బాలికను ఫిర్యాదు చేయకుండా బెదిరించారన్న జగన్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లో అక్కాచెల్లెమ్మలకు అండగా ఉన్నది, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయాలని తపన పడ్డది తమ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. మహిళలకు సమాన ప్రాధాన్యం దక్కాలని చిత్తశుద్ధితో కృషి చేశామని వివరించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఇందుకోసం ప్రత్యేకంగా చట్టం తీసుకొచ్చి అమలు చేశామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని 32 లక్షల నిరుపేద మహిళలకు వారిపేరుతోనే ఇళ్ల పట్టాలను జారీ చేశామని గుర్తుచేశారు. అందులో 22 లక్షల ఇళ్లను సాంక్షన్ చేసి, పది లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చామని వెల్లడించారు. మహిళలంటే గౌరవం ఎవరికి ఉందనేది ఈ చర్యలతో తెలిసిపోతుందని చెప్పారు.

**మహిళలకు చంద్రబాబు చేసిందేంటి?**

మహిళల పట్ల చంద్రబాబుకు నిజంగా గౌరవం ఉందా అని జగన్ ప్రశ్నించారు. నిజంగా మహిళలపై గౌరవం ఉంటే రాష్ట్రంలో అక్కాచెల్లెమ్మలపై దారుణాలు జరుగుతుంటే చర్యలు ఎక్కడ తీసుకున్నారని నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతంలో, మాజీ మంత్రి పరిటాల సునీత స్వగ్రామం వెంకటాపురానికి కూతవేటు దూరంలో ఉన్న ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై దౌర్జన్యం జరిగిన సంగతి జగన్ గుర్తుచేశారు. గ్రామానికి చెందిన దళిత బాలికపై టీడీపీ నేతలు కొందరు సామూహిక అత్యాచారం చేసి బెదిరించారని చెప్పారు. వారి బెదిరింపులకు భయపడి బాధిత కుటుంబం మౌనాన్ని ఆశ్రయించగా.. బాలిక గర్భందాల్చడంతో విషయం బయటపడిందని గుర్తుచేశారు. అయితే, కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా బాధిత కుటుంబాన్ని నిందితులు బెదిరించారని ఆయన ఆరోపించారు. బాధిత బాలికకు న్యాయం చేయాలనే తపన, నిందితులపై చర్యలు తీసుకోవాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని జగన్ దుయ్యబట్టారు. మరో గిరిజన బాలిక కనిపించకుండా పోతే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని,

ఆ తర్వాత ఆ బాలిక శవమై కనిపించిందని గుర్తు చేశారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో అప్పు చెల్లించలేదనే కారణంతో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేశారని జగన్ వివరించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాక అప్పుడు చంద్రబాబు స్పందించారని విమర్శించారు. ఈ సంఘటనలను బట్టి మహిళలంటే ఎవరికి గౌరవం ఉందో ప్రజలే నిర్ణయించాలని జగన్ అన్నారు.


## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై చర్చ
- నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష

వివరాలు 2లో..



## నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. రౌడీలకు విగ్రహాలు పెడతారా.. . ఎవరైనా నేరాలను ప్రోత్సహిస్తారా అంటూ ప్రశ్నించారు చంద్రబాబు. చంపండి, నరకండి అంటూ ఎవరైనా మాట్లాడతారా, హింసను ప్రోత్సహిస్తూ పోలీసులపై నిందలు మోపుతారా అంటూ మండిపడ్డారు చంద్రబాబు. తమ ప్రభుత్వం ఎవరిని టార్గెట్ చేయలేదని, చట్టం

వివరాలు 2లో..

## జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్ట్రేషన్ తగ్గించుకో



- జగన్ మానసిక పరిస్థితి బాగోలేదన్న మంత్రి అనగాని
- గంజాయి బ్యాచ్, ఉన్మాదులతో జగన్ తిరుగుతున్నారని ఆరోపణ
- జగన్‌లో ఎర్రగడ్డ ఆసుపత్రి రోగుల లక్షణాలున్నాయని తీవ్ర విమర్శ
- 2024 ఎన్నికల ఫలితాలతో జగన్ మానసిక స్థితి దెబ్బతిన్నదని వ్యాఖ్య

వివరాలు 2లో..

## జగన్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల



- బెట్టింగ్ లకు పాల్పడిన వారి కుటుంబాలకు పరామర్శలా అని షర్మిల ప్రశ్న
- బెట్టింగ్ లకు పాల్పడిన వారికి విగ్రహాలు కట్టడమేమిటని మండిపాటు
- బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారన్న షర్మిల

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ట్రయల్ రన్ కోసమేనా?

వైసీపీ అధినేత జగన్ మరొకసారి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు. అందుకోసమే ట్రయల్ గా ఇప్పుడు జిల్లాలను పర్యటిస్తున్నారట. ప్రజల్లో తనకు ఉన్న ఇమేజ్ తగ్గిందా? లేదా? అన్న అంచనాలను వేసుకోవడానికే జగన్ ఈ రకమైన పర్యటనలు చేపట్టినట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అన్ని ప్రాంతాల్లో తాను పర్యటించిన తర్వాత పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని జగన్ భావిస్తున్నారని తెలిసింది. 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన యాత్ర సక్సెస్ అయి అధికారం దక్కడంతో ఈసారి కూడా అదే ఫార్ములాతో వెళ్లాలన్నది జగన్ అభిప్రాయంగా ఉంది. అయితే ఏ సమయంలో పాదయత్ర నిర్వహిచాలన్నది ఇంకా నిర్ణయించకపోయినా 2027 లో యాత్రకు శ్రీకారం చుట్టే అవకాశముందని సీనియర్ నేతలు ఒకరు తెలిపారు.

**మరోసారి కాళ్లకు పనిచెప్పి...**

వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రతో జనంలోకి వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. రాయలసీమలో తన గ్రాఫ్ పెరిగిందని జగన్ భావిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరికి వెళ్లినప్పుడు చివరకు తాను ప్రయాణించే హెలికాప్టర్ కూడా ధ్వంసమయింది. అలాగే తిరుపతిలో తొక్కిసలాట జరిగి మరణించినప్పుడు పార్టీ కార్యకర్తలు విపరీతంగా వచ్చారు. ఇక కడప తన సొంత జిల్లా కావడంతో ఈసారి తనకు ప్రజలు అండగా నిలబడతారని భావిస్తున్నారు. కర్నూలు జిల్లాకు వెళ్లినప్పుడు నంద్యాల ప్రాంతంలో కూడా జనం పోటెత్తారు. దీంతో రాయలసీమలో ఇక తనకు ఇబ్బంది లేదని, తిరిగి తన ఇమేజ్ బిల్డప్ అయిందని జగన్ పూర్తిగా విశ్వసిస్తున్నారు. తన పాలనకు, ప్రస్తుతకూటమి పాలనకు బేరీజు వేసుకున్న ప్రజలు క్రమంగా తనవైపునకు సీమలో తిరుగుతున్నారని భావిస్తున్నారు.

**పొదిలి, పల్నాడు పర్యటనలు సక్సెస్ కావడంతో**

ఇక ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో అనూహ్య స్పందన లభించింది. చివరకు పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ కూడా జరిగింది. జనం హెలికాప్టర్ ల్యాండ్ అయిన దగ్గరనుంచితిరిగి టేకాఫ్ అయ్యేంత వరకూ తన వెంటే ఉండటంతో ఆ జిల్లాపై కూడా భరోసా వచ్చింది. తెనాలి పర్యటనకు వెళ్లినప్పుడు కూడా నం పోటెత్తారు. తాజాగా పల్నాడు జిల్లాలో పర్యటన కూడా ఫుల్లు సక్సెస్ అయిందని వైసీపీ వర్గాలే కాదు అందరూ ఒప్పుకుంటున్నారు. రెంటపాళ్ల గ్రామానికి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టిందంటే అడుగడుగునా జగన్ ను కార్యకర్తలు ఎలా కాళ్లకు అడ్డంపడ్డారన్నది అర్థం అవుతుంది. రాజధాని అమరావతి పక్కన ఉన్న గుంటూరు జిల్లాలో తన పర్యటన గ్రాండ్ సక్సెస్ కావడంతో ఇక జగన్ ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించాల్సి ఉంది.

**బలహీనంగా ఉన్న...**

శ్రీకాకుళం, విశాఖపట్నంలో పార్టీ బలహీనంగా ఉందని జగన్ వివిధ నివేదికల ద్వారా తెప్పించుకుని దానిని సెట్ రైట్ చేసి అక్కడ బలమైన నాయకత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఆ జిల్లాలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. ఇక గెలుపునకు ఖచ్చితంగా అత్యధిక స్థానాలు సాధించాల్సిన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లో కూడా జగన్ వివిధ దశల్లో పర్యటించిన తర్వాత పాదయాత్ర మొదలు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. పాదయాత్ర ద్వారా అయితేనే తాను ప్రజల్లోకి సులువుగా వెళ్లగలనని, వారిని కలుసుకోవడంతో పాటు నేరుగా కనెక్ట్ అయి వారితో ఇంటరాక్ట్ అయితే వచ్చే ఫలితం అనుకూలంగా వస్తుందని జగన్ అంచనా వేస్తున్నారు.

**ఎక్కడెక్కడ లోపాలున్నదీ...**

దీంతో పాటు పార్టీలో ఎక్కడెక్కడ ఏ రకమైన లోపాలున్నాయన్నది కూడా గుర్తించేందుకు పాదయాత్ర ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారు. అయితే ప్రభుత్వంపై ఇంకా బాగా వ్యతిరేకత పెరిగిన తర్వాత మాత్రమే పాదయాత్ర చేపడితే మంచి ఊపు లభిస్తుందని ఆయన భావిస్తున్నారు. అందుకోసమే ముందుగా అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసిన తర్వాత మంచి ముహూర్తం చూసుకుని 2027లో పాదయాత్ర మొదలుపెట్టి ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్న ఆలోచనలో ఉన్నారని తెలిసింది. ఈసారి కూడా గతంలో మాదిరిగా తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాతనే పాదయాత్ర ప్రారంభించాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్ర రోడ్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదు కానీ బహుశ ఈసారి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకూ జగన్ పాదయాత్ర చేస్తారన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి పాదయాత్ర మరోసారి అధికారాన్ని తెచ్చిపెడుతుందా? లేదా? అన్నది మాత్రంచూడాల్సి ఉంది.

# నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది

- మొదటి పేజీ తరువాయి

తన పని తానూ చేస్తోందని అన్నారు చంద్రబాబు. చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను ఏమనాలి.. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని ప్రశ్నించారు చంద్రబాబు. రౌడీయిజం, చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను హీరోలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని.. ఒకవైపు యోగాడే జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారని అన్నారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని అన్నారు చంద్రబాబు. ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోమని... ఒకప్పుడు నేరస్తులతో దూరంగా ఉండేవాళ్లం... ఇప్పుడు నేరస్తులతో కలిసి రాజకీయాలు చేయాల్సి వస్తోందని అన్నారు చంద్రబాబు. ఏపీలో ప్రతి ఒక్కరి ఆలోచన అమరావతిపైనే ఉందిబుధవారం ( జూన్ 18 ) సత్తెనపల్లిలో వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలను ఉద్దేశించి ఈమేరకు వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. సత్తెనపల్లిలో పర్యటనకు ప్రభుత్వం ఆంక్షలు విధించినప్పటికీ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సందర్భంగా సింగయ్య అనే వృద్ధ రైతు కారు కింద పడి చనిపోవడం, తొక్కిసలాట ఘటనలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.

# బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఏఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఏపీ విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) నడుమ 2024 డిసెంబర్ లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టీబీఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఏపీ విద్యాశాఖ, టీబీఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టీబీఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ కు టీబీఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో

పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని, ఆయన గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో సమావేశమవుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటే జగన్ రెడ్డిలో ఉన్న ఫ్రస్టేషన్ కొంతైనా తగ్గుతుందని ఆయన హితవు పలికారు. అల్లర్లు సృష్టించడం మానుకుని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. ఫ్రస్టేషన్‌లో జగన్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారని, "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అనగాని ఆరోపించారు. నెలకు ఒకరోజు ప్రజల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడం, ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రిలో ఉండే రోగులకు ఉండే లక్షణాలన్నీ జగన్‌లో కనిపిస్తున్నాయని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో జగన్ రెడ్డి మానసిక స్థితి దెబ్బతిన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యావత్ ప్రపంచం మన వైపు చూసేలా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వైజాగ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి గుర్తుచేశారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా మించిపోయింది లేదని, వెంటనే యోగాంధ్రలో పాల్గొంటే ఆయన అసహనం కాస్తయినా తగ్గి, ఇలాంటి పిచ్చి చేష్టలు మానుకుంటారని ఆశిస్తున్నట్లు అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# జగన్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల

తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. బెట్టింగ్ లకు పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వాళ్ల కుటుంబాలను పరామర్శిస్తారా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. బెట్టింగ్ లకు పాల్పడి, ఆత్మహత్య చేసుకున్న వాళ్లకు విగ్రహాలు కట్టడమేంటని ప్రశ్నించారు. జగన్ నిన్నటి పర్యటన కారణంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారని... వీరి మరణాలకు కారణమెవరని ప్రశ్నించారు. బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ చేయాల్సింది బలప్రదర్శనలు కాదని... ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవు పలికారు.

# షర్మిల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై తొలిసారి స్పందించిన జగన్



తెలంగాణలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజకీయ వేడిని రాజేస్తోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన ఆరోపణలు ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేశాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగినదన్నది వాస్తవమేనని, ఆ సమాచారాన్ని కేసీఆర్, జగన్ పంచుకున్నారని షర్మిల ఆరోపించారు. తన ఫోన్‌తో పాటు, తన భర్త ఫోను కూడా ట్యాప్ చేశారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై జగన్ తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో తొలిసారిగా స్పందించారు. షర్మిల ఫోన్ ను ట్యాపింగ్ చేశారో లేదో తనకు తెలియదని ఆయన అన్నారు. గతంలో షర్మిల తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారని చెప్పారు. తనకు తెలంగాణ వ్యవహారాలతో సంబంధం లేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని చెప్పారు.

# ఏపీ లాసెట్ ఫలితాలు విడుదల... ఉత్తీర్ణులకు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు

**ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2025 ఫలితాలు విడుదల**

**ఫలితాలను ప్రకటించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

**మొత్తం 95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**లాసెట్‌లో బాలికలే టాపర్లుగా నిలిచారని మంత్రి వెల్లడి**



ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ లాసెట్-2025, ఏపీ పీజీఎల్‌సెట్-2025 ఫలితాలు గురువారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది లాసెట్ ఫలితాల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ పరీక్షకు మొత్తం 27,253 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. మరోసారి బాలికలే టాపర్లుగా నిలిచి తమ ప్రతిభను చాటారని మంత్రి ప్రశంసించారు. పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని న్యాయ కళాశాలల్లో మూడేళ్ల, ఐదేళ్ల ఎల్ఎల్‌బీతో పాటు పీజీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన ఏపీ లాసెట్-2025 పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విషయం విదితమే.

పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను cets.apsche.ap.gov.in/LAWCET/ అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. హోమ్ పేజీలో కనిపించే లాసెట్ ఫలితాల లింక్‌పై క్లిక్ చేసి, తమ రిజిస్ట్రేషన్ నంబర్, లాసెట్ హాల్‌టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అడ్మిషన్ల ప్రక్రియలో ఈ ర్యాంక్ కార్డు చాలా కీలకమైనది కాబట్టి దీన్ని భద్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

అంతేకాకుండా, ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, 'ఏపీ లాసెట్ ఫలితాలు-2025' పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు. లాసెట్ పరీక్షలో సాధించిన ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థులకు కళాశాలల్లో సీట్లను కేటాయిస్తారు. ఫలితాలు వెలువడిన నేపథ్యంలో, ఉన్నత విద్యామండలి త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించనుంది. దీని ద్వారా దశలవారీగా సీట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుంది.



స్వామివారికి స్వర్ణ నేత్రాలు

# బహూకరణ

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 19 :
మండల పరిధిలోని తిరుపతి గ్రామంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారికి దాతలు స్వర్ణ నేత్రాలు సమర్పించారు. రాజమహేంద్రవరం నగరానికి చెందిన నామన పార్వతి 17 గ్రాముల స్వర్ణ నేత్రాలు, అలాగే నిత్యాన్నదాన పథకానికి రూ. తొమ్మిది వేలు విరాళం అందజేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులకు అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, తిరుపతి గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

ఓపెన్ స్కూల్లో పదవ తరగతి

# ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

## చదువు మాని వేసిన వారికి చక్కని అవకాశం... జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ

పాడేరు/ గంగవరం,పెన్ పవర్,జూన్ 19:
2025-26 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, అమరావతి (ఏపిఓఎస్ఎస్) ద్వారా నిర్వహించబడు ఓపెన్ 10వ తరగతి మరియు ఓపెన్ ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానేసి బడికి, కాలేజీకి దూరమైన వారికి, అదేవిధంగా పాఠశాలల్లో, కాలేజీల్లో చదువుకునే అవకాశం లేని బాలబాలికలకు మరియు వయోజనులకు ఇది సువర్ణావకాశం. అత్యంత సరళమైన విద్యా విధానం. సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి అని, ఇష్టమైన ఏవైనా 05 సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేయవచ్చునని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు అభ్యాసకుల ఇంటికే పంపించడం జరుగుతుందన్నారు.
**డిజీ లాకర్ సౌలభ్యం :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి ఎస్ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్లు డిజీ లాకర్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఓపెన్ 10వ తరగతిలో చేరుటకు అర్హతలు చదవగలిగిన మరియు వ్రాయగలిగిన పరిజ్ఞానం కలిగి ఆగస్టు 31, 2025 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారందరూ అర్హులే. గరిష్ట వయోపరిమితి లేదు. అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్లో చేరుటకు అర్హతలు 10వ తరగతి పాస్ అయి ఆగస్టు 31, 2025 నాటికి 15 సంవత్సరాలు నిండిన వారందరూ అర్హులే. గరిష్ట వయోపరిమితి లేదన్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత కొరకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన నాటి నుండి 02 సంవత్సరములు అంతరం ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు అడ్మిషన్లు ఆన్ లైన్ లో పొంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జీతాలు రావాలంటే

# సమ్మె చేయాల్సిందే

సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులు



సీతానగరం, పెన్ పవర్, జూన్ 19:
తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ద్వారా సుమారు 5 మండలాలలో విస్తరించి ఉన్న సుమారు 85 గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా 53 మంది కార్మికులు రాత్రి పగలు తేడా లేకుండా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు, ప్రాణాంతకమైన కరోనా వైరస్ కు కూడా భయపడకుండా కరోనా సమయంలో కూడా ప్రజలకు మంచినీరు అందిస్తున్న అలాంటి ఈ సత్యసాయి కార్మికులకు సుమారు 18 నెలలుగా జీతాలు లేక కార్మికులు కార్మిక కుటుంబాలు ఆకలితో పస్తులు ఉండాల్సి వస్తుందని కార్మికులు వాపోతున్నారు, 'జీతాలు రావాలంటే సమ్మె చేయాల్సిందే' అన్నట్టుగా ఈ ప్రాజెక్టు యొక్క యాజమాన్యం వ్యవహరిస్తుంది .సమ్మెలు చేసిన ధర్నాలు చేసిన అరకొర జీతాలు ఇస్తున్నారు, తప్ప పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదు ప్రాజెక్టు యొక్క మెయింటినెన్స్ కూడా అస్తవ్యస్తంగా తయారయింది చెడిపోయిన పంపులు మోటార్లు తుప్పు పట్టిన పైపులైన్లు ఎక్కడికక్కడ లీకులు, జీతాలు లేకపోయినా చెడుపోయిన యంత్ర సామాగ్రితో కార్మికులకు తప్పని తిప్పలు, ఒక ప్రక్కన బడులు తెరిచిన పిల్లలను బడుల్లో చేర్పించాలంటే ఫీజులు కట్టలేని పరిస్థితి, మరి ఇలాంటి దయనీయమైన పరిస్థితిలో ఉన్నటువంటి సత్యసాయి మంచినీటి పథకం కార్మికులను పూర్తిస్థాయి బకాయి జీతాలు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ అధికారులను కాంట్రాక్టర్ లను కార్మికులు కోరుతున్నారు.

మహిళా

# ఆత్మహత్య

పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-19:
పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన చెందిన జనిపిరెడ్డి నాగమణి (55) ఆత్మహత్యకు పాల్పడింది. పెనుగొండ ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాలు ప్రకారం నాగమణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. బుధవారం అర్ధరాత్రి అను ఆమెకు అనారోగ్యాన్ని భరించలేక ఇంట్లో ఉన్న బాత్రూం క్లీన్ చేసే యాసిడ్ తాగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను తణుకు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా వైద్యం పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలు చిన్న కూతురు చిలక కాంచన దుర్గ ఇచ్చిన ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





గోనేడలో ఘనంగా

# వికసిత్ భారత్ కార్యక్రమం

కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 19:
ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు సుపరిపాలన పూర్తయిన సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో గోనేడ గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గోనేడ గ్రామంలో శరకణం రాజబాబు మొక్కలు నాటే కార్యక్రమం, కరపత్రాలు ఇంటింటికి ఇవ్వడం, వికసిత భారత్ ప్రతిజ్ఞ చెయ్యించటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోనేడ ఎంపీటీసీ అల్లు శివరామకృష్ణ , తామరాడ ఎంపిటిసి, గోకడ రాజబాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు,మండల ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బుద్ధ పెద్దకాపు, కార్యదర్శి భీమనాదుల వీరబాబు,బూత్ అధ్యక్షులు చింతపల్లి చిట్టిబాబు, గోలి సుబ్బారావు, అరటా పెద్ద పోలీస్, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా నాటు సారా నిర్వహిస్తున్న

# ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు...

250 లీటర్ల నాటుసారా స్వాధీనం..
నాటు సారా వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు...
ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్...



దేవీపట్నం, పెన్ పవర్, జూన్19:
అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో పోచమ్మ గండి గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ శ్రీధర్ మాట్లాడుతూ... దేవీపట్నం మండలం పోచమ్మ గండి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా నాటుసారా వ్యాపారం నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 250 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అనంతరం ఎస్.రామన్నపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి నాటు సారా వలన కలుగు దుష్పరిణామాలు గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఎవరైనా నాటు సారా తయారుచేసిన, అమ్మిన, నాటు సారా సంబంధిత నేరములకు పాల్పడిన చట్టరీత్యా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామని అన్నారు. రెండవసారి పట్టుబడిన,మండల తహసిల్దార్ ఎదుట హాజరు పరిచే లక్ష రూపాయల వరకు జరినామా వేధించడం జరుగుతుందని అన్నారు. అప్పటికి ఆపకుండా మరలా మరలా నాటు సారా వ్యాపారం నిర్వహిస్తే,పీడీ యాక్ట్ ఉపయోగించి ఒక సంవత్సరం వరకు రిమాండ్ ఉండే విధంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎవరి వద్దనైనా నాటు సారా కి సంబంధించిన సమాచారం ఉన్న యెడల రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని, రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ అన్నారు.

మానసిక ప్రశాంతతకు

# యోగా దోహదం

## పెద్దాపురం ఎంపీడీవో శ్రీలలిత

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 19:
ప్రతీ ఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని పెద్దాపురం ఎంపీడీవో డి. శ్రీలలిత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పట్టణ పరిధిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ, సచివాలయ, కార్యాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీలలిత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి దైనందిన జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలని, తమ దైనందిన జీవితంలో యోగా ఆచరణతో దేహ ధారుడ్యంతో పాటు మానసిక ప్రశాంతతను సొంతం చేసుకోవచ్చన్నారు. ప్రతీరోజు 15 నిమిషాల నుంచి ప్రారంభించి దశలవారీగా గంట పాటు యోగాసనాలను అలవరచుకోవాల్సిందిగా సూచించారు. ప్రతీ కుటుంబానికి ప్రతీ వ్యక్తికి యోగాను చేరువ చేసేందుకే యోగాంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు తెలిపారు. భారతీయ వారసత్వ సంపదగా ప్రసిద్ధి గాంచిన యోగాను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, అది ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. దేశానికి యోగా వారసత్వంగా వస్తోందని, భారతీయ జీవన విధానంలో ఒక భాగంగా మారిందని, యోగా ఒక ప్రాంతానికి, మతానికి సంబంధించినది కాదన్నారు. ఆధునిక కాలంలో మనిషి జీవనం ఉరుకులు, పరుగులుగా ఉందని, తీవ్రమైన ఒత్తిడితో మానసికంగా, ఆరోగ్యంపరంగా ఒడిదుడుకులకు గురవుతున్నారని అన్నారు. దైనందిన జీవనశైలిలో యోగా భాగమైనప్పుడే శారీరకంగా, మానసికంగా ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. అనంతరం కార్యాలయం ఆవరణలో యోగా సాధన చేశారు.




మొరాయించిన

# ఆర్టీసీ బస్సు

## ప్రయాణికులకు ఇక్కట్లు



సీతానగరం, పెన్ పవర్, జూన్ 19:
కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులతో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. రాజమహేంద్రవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సీతానగరం మండలంలోని సీతానగరం బస్టాండ్ నుండి రాజమహేంద్రవరం వెళ్తుండగా బస్టాండ్ దగ్గర మొరాయించిన బస్సు ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికులు కిందకు దిగి తోశారు,వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. బస్సు సాయంత్రం ఐదు గంటల సమయానికి మొరాయించడంతో విధులనుండి ఇంటికి వెళ్ళవలసిన ఉద్యోగులు వారు ప్రదేశాలకు సమయానికి వెళ్ళగలమో లేదో అని కొంత ఆందోళనకు గురయ్యారు. కండిషన్ లో ఉన్న బస్సులను నడిపి ప్రయాణికులకు అవస్థలు తప్పించాలని ప్రయాణికులకు ఇప్పటికైనా ఆర్టిసి అధికారులు జోక్యం చేసుకొని బస్సులు మొరాయింపు లేకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### రాహుల్ నేతృత్వంలో దేశంలో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది

### పిసిసి సభ్యులు ధరణాల కోట శ్రీను





**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 19 :**
రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రతిపాడు గాంధీ బొమ్మ సెంటర్లో పిసిసి సభ్యులు. ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజలందరూ రాహుల్ గాంధీని ప్రధాన చేయాలని, రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని భవిష్యత్తులో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల సామేలు, షేక్ అంకా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్య పరిష్కరించాలని నిరసన

### రోడ్డు పై ఆందోళన చేస్తున్న రైతులు

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 19:**
సీతానగరం మండలంలోని చిన్న కొండేపూడి నుండి నాగంపల్లి చీపురుపల్లి వెళ్లే రహదారి పనులు ప్రారంభించాలని గురువారంనాడు రైతులునిరసన చేపట్టారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ గ్రామానికి తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలంటూ కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రోడ్డు వైపు కన్నెత్తి చూపడం లేదన్నారు. చీపురుపల్లి కాలవ డ్యాంమ్ నిర్మించాలని వర్షాకాలంలో పంట పొలాలు మునిగిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు, రోడ్డు పనుల గురించి జిల్లా కలెక్టర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జనసేన నాయకులకు తెలిపిన ప్రయోజనం లేదని అన్నారు, ఈ రోడ్డుపై భారీ వాహనాలతో 60 టన్నులకు కంకర్ లారీలు భారీగా తిరగడం వల్ల రోడ్డు పూర్తిగా పాడైందని ఈ విషయాన్ని మండల అధికారులకు నాయకులకు కూడా తెలపడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు,

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 19**
యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉండటమే కాకుండా మానసిక ఉల్లాసంగా ఉంటామని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయాధికారి, పి.గన్నవరం నియోజకవర్గ ప్రత్యేకాధికారి బోసుబాబు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీఓ జి.భీమరావు అధ్యక్షతన గురువారం



జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న యోగా డేను. నిర్వహించున్నామన్నారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అంతర్జాతీయ యోగా ప్రకటించారన్నారు. అదే రోజు భారీగా సామూహిక యోగా సాధన చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. నిత్యం యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత. లభిస్తుందన్నారు. అంతేకాకుండా వ్యాధులకు దూరంగా ఉంటామన్నారు." ప్రతీ ఒక్కరూ యోగా చేయడం అలవాటుగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కడలి సాయిరామ్, ఉపాది హామీ పథకం ఏపీఓ ఎ.వి.కృష్ణ, పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 24న ఉచిత కంటి వైద్య శిబిరం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 19:**
ఈ నెల 24న ఎల్ .అగ్రహారంలోని ప్రభుత్వ టిట్కో అపార్ట్మెంట్స్ లోని క్రీస్తు సంఘం చర్చి వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాడేపల్లిగూడెం క్రీస్తు సంఘం ట్రస్ట్ చైర్మన్ రొక్కాల నాగ బుజ్జి తెలిపారు. నిడదవోలు రాజ రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ కంటి వైద్యశాల వైద్యులు పరీక్షలు చేసి , ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి నిడదవోలు కంటి వైద్యశాలకు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిపారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం





### కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 19 :**
యోగాతో శారీరక , మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.గురువారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక ,మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు.ఈ సందర్భంగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాడ పిడి ఏ .చైత్రవర్షిణి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వ%శీ% అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. ఈ రోజు యోగ జరగడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ప్రియం వద రూరల్ ఎంపీడీవో ,ఆయుష్ శాఖ అధికారులు ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

### ఆరోగ్య భద్రత కలిగిన సమాజం దిశగా ముందడుగు... జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 19 :**
ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిజి హెచ్ (ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి) ప్రాంగణంలో భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఆర్.ఎమ్.సి. (రంగారాయ మెడికల్ కాలేజ్) పెథాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాజ్యలక్ష్మి నేతృత్వంలో, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు, నర్సులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందితో కూడిన బృందం నగరంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలలో సికిల్ సెల్ వ్యాధి పట్ల అవగాహన పెంచే నినాదాలతో ముందుకెళ్లారు. అలాగే, ఆసుపత్రిలో రోగుల కోసం ప్రత్యేక అవగాహన నిర్వహించారు.సికిల్ సెల్ వ్యాధి విశిష్టత మరియు తీవ్రత సికిల్ సెల్ అనేది జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధి.ఇందులో రక్తహీనత (అనీమియా), తీవ్రమైన నొప్పులు, అవయవాల పనితీరు ప్రభావితమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చిన్ననాటి నుంచి దీని లక్షణాలు కనిపించవచ్చుని సమయానికి గుర్తించి,క్రమంగా చికిత్స అందితే అనేక సమస్యల నుంచి తప్పించుకోవచ్చున్నారు.డాక్టర్ ఎస్. లావణ్య కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సికిల్ సెల్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధలు ఎదురవుతాయన్నారు.రక్త పరీక్షలు, స్క్రీనింగ్ టెస్ట్ లు ద్వారా తొందరగా గుర్తించి, సరైన చికిత్సతో బాధితులకు ఆరోగ్యవంతమైన జీవితం అందించవచ్చున్నారు.ఇందుకు అనుగుణంగా జిజి హెచ్ లో అన్ని రకాల రక్తపరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.2047 నాటికి దేశాన్ని సికిల్ సెల్ ఫ్రీ ఇండియాగా మార్చడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా వెల్లడించారు.రంగరాయ మెడికల్ కళాశాల పెథా లాజీ విభాగాది పతి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ – సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం వల్ల చికిత్స ఆలస్యమవుతోందని, దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలంటే సామూహిక అవగాహన కార్యక్రమాలే మార్గం" అన్నారు.ఇంటిగ్రేటెడ్ కంప్రెహెన్సివ్ హీమోగ్లోబినోపతి సర్వీసెస్ ద్వారా జిజిలో మూడు రకాల రక్త పరీక్షలు ప్రజలకు అందుబాటులో




ఉన్నాయన్నారు.డిప్యూటీ సూపరింటేండెంట్, ఆర్థో పెడిక్ విభాగా ది పతి డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలలో ఆరోగ్యంపై చైతన్యం పెరగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తన కుటుంబంలో,సమాజంలో సికిల్ సెల్ వ్యాధిపై ఓ నాలుగు మాటలు చెప్పగలిగితే, దీని నివారణ దిశగా గొప్ప ముందడుగు అవుతుందన్నారు అవగాహన పెరిగి, ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే – ఒక ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ఇది దోహదం చేస్తుందన్నదని తెలిపారు. సాధారణ పరిస్థితిలో మేనరికం, దగ్గర సంబందాల నేపథ్యంలో జరిగే వివాహాలు కారణం గా పుట్టబోయే సంతానంలో ఈ వ్యాధి సంక్రమణ జరుగుతుందని దాని ద్వారా కీళ్ళ, ఎముకలు రుగ్మతల భారీన పడుతున్నారని తెలిపారు. గైనిక్ హెచ్ వో డి అనురాగ మయి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే పరీక్షలు నిర్వహించడం.అవగాహన కల్పన– ప్రజల్లో వ్యాధి మీద సమాచారాన్ని పెంచడం.,జెనెటిక్ కౌన్సెలింగ్ – వంశపారంపర్యంగా వ్యాపించే వ్యాధుల గురించి వివరణ ఇచ్చి, వివాహాల సమయంలో జాగ్రత్తలు చెప్పడం.,అవసరమైన మందులు, బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సౌకర్యాలు ఇవ్వడం. నవజాత శిశువుల స్క్రీనింగ్ – చిన్నప్పుడే గుర్తించి, త్వరితంగా చికిత్స మొదలుపెట్టడం ద్వారా నేడు సికిల్ సెల్ వ్యాధి నివారణ సమర్థవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, పెడియా ట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాన్ విల్ సన్, పెథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్యూలా, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ రాజేశ్వరి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శారద,డాక్టర్ శ్రీహరి బాబు,ఐసి హెచ్ ఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కుశ రాజు, నర్సింగ్ గ్రేడ్–1 సూపరింటేండెంట్ ఎన్. సంధ్యారాణి, జిజి హెచ్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆశా దేవీ, ప్యాకల్టీ గంగా భవాని తదితరులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ సికెల్,సెల్ దినోత్సవం

- ప్రభుత్వ వైద్య శాల డాక్టర్,అనిల్,కుమర్
- రేఖపల్లి ప్రభుత్వ వైద్య శాల సిబ్బంది

**వి.ఆర్.పురం పెన్.పవర్, జూన్19:**
మండలంలోని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద గురువారం డాక్టర్,అనిల్ కుమార్,వైద్యశాల సిబ్బంది. ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్,అనిల్,కుమార్,మాట్లాడుతూ సికెల్ సెల్,వ్యాధి లక్షణాలు రక్త కనులు తగ్గటం (రక్త హీనత)కళ్ళు పసుపు రంగులోకి మారడం తీవ్ర మైన ఒళ్ళు నొప్పులు కీళ్ల నొప్పులు అలసట రావటం పెరుగుదల సమస్య,పరీక్ష నిర్ధారణ కొరకు మీ గ్రామంలో లేదా మీదగ్గర లో ఉన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ప్రతి ఒక్కరూ ఒక చుక్క రక్తం వేలు ద్వారా ఇచ్చి నట్లయితే వెంటనే వ్యాధి నిర్ధారణ తెలుస్తుందని తెలిపారు.వ్యాధిపై మండల ప్రజలకు అవగాహణ కల్పించారు.గిరిజన ప్రాంతాలలో ఉన్న ప్రజలు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 40 సంవత్సరాలు వయస్సు కలిగి గిరిజన ప్రజలందరూ సికెల్ సెల్ ఎనిమియా పరీక్ష చేయించు కోవాలని,ఆయన కోరారు. 2047 నాటికీ సికెల్ సెల్ ఎనిమియా వ్యాధి నిర్మూలన మిషన్ చేయాలని,చూసించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదం డాక్టర్,స్వర్ణ లత పి.హెచ్.ఎన్.భద్రకాళి, ఎ.ఎన్.ఎం.లు హెల్త్ అసిస్టెట్స్ ఆశలు తదితరులు పాల్గొన్నారు.



# డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### డా. చప్పిడి

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 19 :**
స్థానిక గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గూర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు,విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు,సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు డయేరియా సోకినట్లు అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెల్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు. క్లబ్ గవర్నర్ ఆలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్ లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడివేడిగా తినాలని, తలనొప్పి, జ్వరం, సాధారణ నొప్పులు, అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని. పారిశుద్ధ్యం, పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డిసిటి అలై కిరణ్ కుమార్,డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సి హెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్యలో సికిల్ సెల్ డే
# అవగాహన కార్యక్రమం

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 19 :**
స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూన్ 19 ప్రపంచ సికిల్ సెల్ డే సందర్భంగా తమ కళాశాల విద్యార్థులకు సూర్య గ్లోబల్, టీం హాస్పిటల్స్ నుంచి డాక్టర్ ఏ. శ్రీకాంత్ సికిల్ సెల్ అనీమియా వ్యాధి పై అవగాహన కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ తరచుగా సమాజంలో రక్త కొరత వలన అవస్థలు పడుతుండగా సికిల్ సెల్ అనేమియా వంటి వంశపారంపర్య వ్యాధులు మరింత ఎక్కువ అవ్వటం దానిమీద ప్రజలకు అవగాహన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా




కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా జూన్ 19న పలు కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ మందిని ప్రభావితం చేస్తుందని వ్యాధి కారణాలు లక్షణాలు తెలుసుకోవడం వలన నివారించవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు లైఫ్ సైన్స్ విభాగం సంయుక్తంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్య గ్లోబల్, టీం హాస్పిటల్స్ కాకినాడ డాక్టర్ ఏ. శ్రీకాంత్ మాట్లాడుతూ ఇది తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వస్తుందని,శరీరం హిమోగ్లోబిన్ ను ఉత్పత్తి చేయడానికి సూచించే జన్యుల్లో మార్పుల వల్ల సికిల్ సెల్ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు.ఈ సమస్య వల్ల కొడవలి ఆకారాన్ని కలిగి ఉండే ఎర్ర రక్త కణాలు రక్తనాళాలు అడ్డంకులను ఏర్పరుస్తాయని తెలిపారు. అలాగే పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ జి నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ముందుగా అవగాహన కల్పించడం వలన ప్రమాదకర పరిస్థితుల నుండి బయటపడవచ్చు అని తెలిపారు. పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన కే పాలుణ ద్వితీయ బహుమతి సాధించిన కే వీర సంజన ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్య గ్లోబల్ మరియు టీం హాస్పిటల్ యాక్టివిటీ మేనేజర్ కె. వీరేంద్ర కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. సురేఖ దేవి, కెమిస్ట్రీ విభాగ్యపతి యు. నాగవల్లి ,లైఫ్ సైన్స్ విభాగ్యపతి కే.నవ్య అధ్యాపకులు ఏ. సాయి ఝాన్సీ, ఎస్. భువనేశ్వరి దేవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. సత్యవతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థి నిలు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమే

## కేంద్ర కార్మిక సంఘాలు... కార్మికులందరికి 26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 19 :**
రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గౌడుగు సత్యనారాయణ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ,రాష్ట్ర అసెంబ్లీలో పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, 139 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 10 గంటల పనివిధానం అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరం 12 లక్షల 50వేల మంది కార్మికుల ఉద్యోగాలు పోయి నిరుద్యోగం రాష్ట్రంలో తాండవిస్తుందని హెచ్చరించారు.ఇందుకు వ్యతిరేకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులందరూ కార్మికులతో కలిసి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దపడాలని పిలుపునిచ్చారు. మహిళలకు పగటిపూటే రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం, శ్రామిక మహిళలను రాత్రి వేళల్లో పనిచేయించడాన్నీ మనుకోవాలన్నారు. అనేక శాస్త్రీయ పరిశోధనలు అధిక పనిగంటలు కార్మికుల పాలిట యమపాశాలని ఘోషిస్తున్నా చంద్రబాబు చెవికి ఎక్కడంలేదని, పారిశ్రామిక మిత్రుల ప్రయోజనాలే కూటమి పెద్దలకు




ముఖ్యమని విమర్శించారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించలేదని, తక్షణం సలహా మండలిని నియమించి ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని 26 వేలు నిర్ణయించి రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు నిలుపుదల చేయకపోతే కార్మిక ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి నేతలను హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టీ.రాజా, అజయ్ కుమార్, నక్కా గంగాధర్, నాగేశ్వరరావు, ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్ రఘువులు, గోపాలకృష్ణ, రాము,ఏఐటీయూసీ నాయకులు కె.వి రామయ్య, బంగారు రాజేష్, సత్యనారాయణ, కె.సత్యనారాయణ,ఎఐసీసీటీయూ నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, ఐఎన్టీయుసి నాయకులు బషీర్, వి.సాయి, వి.రమణ, సుదీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో నిధులు
# దుర్వినియోగంపై విచారణ

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 19**
మండలంలోని కె. పెదపూడి మేజర్ పంచాయతీలో ప్రత్యేకాధికారుల పాలనతో పాటు సర్పంచ్ ల పదవి కాలంలో లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయినట్లు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని గ్రామానికి చెందిన నేదునూరి ప్రసాద్ ఇటీవల ప్రజాపరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి పి.బొజ్జి రాజు ఆధ్వర్యంలో పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందించారు. అలాగే ప్రజాపరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన ప్రసాద్ కు నిధుల దుర్వినియోగంపై ఓ కాపీని అందించిన్నట్లు డీఎల్పీవో తెలిపారు. పూర్తి స్థాయి లో విచారణ చేపట్టి ఎంతమేర నిధులు దుర్విని యోగం జరిగిందో జిల్లా పంచాయతీ అధికారి ద్వారా త్వరలో వెల్లడిస్తారని డీఎల్పీవో తెలిపారు.

# జన సమస్యలపై స్పందించండి

## శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టండి మహాప్రభో!





**కాజులూరు, పెన్ పవర్, జూన్ 19:**
కాజులూరు మండలం గొల్లపాలెం పంచాయతీ పరిధిలోని ధనలక్ష్మిపేట,ఇందిరమ్మ కాలనీ వాసులు గత పదేళ్లుగా డ్రైనేజీ తూము గుంతతో కారణంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న దారుణ స్థితిని తేటతెల్లం చేశారు. కోటిపల్లి–కాకినాడ ప్రధాన రహదారిపై తిరుమల ఫంక్షన్ హాల్ కోణంలో ఉన్న కల్వర్టు సమీపంలో ఏర్పడిన భారీ గొయ్య వల్ల వాహన దారులు నిత్యం ప్రాణ భయంతో వాహనాలు నడుపుతున్నారు.ప్రతి వర్షానికీ పునరావృతమవుతున్న అవాంతరాలు తప్పడం లేదన్నారు. గ్రామ పంచాయతీకి చెందిన పలు వీధుల నుంచి వచ్చే వర్షపు నీరు, ఊట నీరు కల్వర్టు గుండా బయటకు వెళ్లేలా ఏర్పాటు చేసిన తూము వద్ద ఏళ్ల తరబడి శాశ్వత పరిష్కారం లేకుండా ఉంది.వర్షాలు కురిస్తే తూము వద్ద ఉన్న మట్టిని తొలగించడం, తాత్కాలికంగా బీటీ రోడ్డు వేసే ప్రయత్నాలు, పైకి మెరుగులు దిద్దడం అధికారుల చేతుల్లో నిత్యకృత్యంగా మారిపోయాయి.అయితే ఇదంతా తాత్కాలిక చర్యలకే పరిమితమై, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమయ్యే మార్గం కనిపించడం లేదు.ప్రజల ఆరోపణలు,బాధల అధికారులకు పట్టవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ధనలక్ష్మిపేట, ఇందిరమ్మ కాలనీ వాసులు చెబుతున్న దానిపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరం.కొద్దిపాటి వర్షానికే తూము ఎగబడి కాలనీలు నీట మునిగిపోతున్నాయి.కల్వర్టు వద్ద ఉన్న గోతిని పూడ్చకుండా, పైకి తవ్వకాలు చేసి ఉన్నట్టుండి మసకబారిన రోడ్డు వేయడం ప్రమాదాలకు కారణమవుతోంది.ఆ గొయ్యి ముఖ్య రహదారిపై ఉండటంతో చిన్నపాటి గడప దాటిన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే అనేకరూపాలుగా వాహనదారులు గాయాలపాల య్యారు.అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా స్పందన లేదని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు పలుమార్లు ఆర్ అండ్ బి , ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ శాఖ అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రజల బాధలు పునరావృతమవుతుండటం, ముఖ్యంగా శానిటేషన్, రహదారి రక్షణ వంటి కీలక అంశాల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."గొయ్యను పూర్తిగా పూడ్చి, తూము ద్వారా వెళ్లే డ్రైనేజీ నీటి ప్రవాహానికి శాశ్వతంగా మార్గం చూపించండి" అంటూ అధికారులు వెంటనే స్పందించాలని , ప్రభావిత కాలనీల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మరింత ఆలస్యం జరిగితే పెద్ద ప్రమాదాలు సంభవించవచ్చని వారు హెచ్చరిస్తు న్నారు.ముఖ్య రహదారిలో ఏర్పడిన గోతిని శాశ్వతంగా పూడ్చేందుకు ఎందుకు నిర్లక్ష్యం? ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పరస్పర సమన్వయం లేకుండా పనిచేయడమేనా కారణం?ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేమిటని , ప్రజల పక్షాన పెన్ పవర్ ప్రశ్నిస్తుంది. ఇకనైనా రహదారులు భవనాల శాఖ అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దయానంద సరస్వతి ఆశ్రమానికి ఫ్యాన్ బహుకరణ





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 19:**
మండల పరిధిలోని తిరుమాలి గ్రామానికి చెందిన యువకుడు హరీష్ బాబు తన పుట్టినరోజు సందర్భంగా సరస్వతి సేవా ఆశ్రమానికి గురువారం ఫ్యాన్ బహుకరించాడు. ఏలేశ్వరం చైతన్య నగర్ కాలనీ ప్రాంతంలో ఉన్న శ్రీ స్వామి దయానంద సరస్వతీ సేవ ఆశ్రమానికి తిరుమాలి గ్రామమునకు చెందిన వంగలపూడి హరీష్ బాబు పుట్టినరోజు సందర్భంగా సీలింగ్ ఫ్యాన్ ను ఉచితంగా అందజేశారు. ఆశ్రమంలోని పిల్లలకు ఉదయం అల్పాహార విందును ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ నాపుట్టినరోజున ఆశ్రమంలో పిల్లలతో గడపడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా మిత్ర కిట్లు అందజేత

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 19:**
గురుకుల పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేసి, సన్న బియ్యంతో వండిన భోజన పథకాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకుల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకొని నైపుణ్య అభివృద్ధిని



పెంపొందించుకో వాలన్నారు. భవిష్యత్తు లక్ష్యాలను ముందుగా నిర్ణయించుకుని, అందుకు అనుగుణంగా విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలన్నారు. గురుకుల పాఠశాల నూతన భవనాలు, క్రీడా ప్రాంగణం, నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.నాణ్యమైన విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తల్లిదండ్రులు గర్వించే విధంగా విద్య నేర్చుకోవాలన్నారు. దేశంలోనే ఉత్తమ విద్యా సంస్థగా తీర్చిదిద్దిన ప్రిన్సిపల్ రాజారావును ఆయన అభినందించారు. ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. పాఠ్యాంశాలే కాకుండా సాంస్కృతిక క్రీడా రంగాల్లో కూడా విద్యార్థులు రాణించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు స్కూల్ బ్యాండ్ పోటీల్లో దేశంలోనే రెండో స్థానంలో నిలిచారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహార నాణ్యత ప్రమాణాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈత కోట తాతాజీ, ఎంఈఓ..2 జ్యోతి, ఉపాధ్యాయులు సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ముఖ్య గమనిక
## తహసీల్దార్

**టీ నర్సాపురం,పెన్ పవర్, జూన్ 19 :**
టి. నర్సాపురం మండలంలోని కృష్ణాపురం, వాకలపూడి, రామన్నపాలెం, కొల్లివారిగూడెం, అప్పలరాజు గూడెం మరియు గుడ్లవల్లి గ్రామంలో రీ సర్వే పూర్తి అయినది ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ మరియు తల్లికి వందనం పథకములకు అర్హులగుటకు ప్రజలు ఇబ్బంది పడకుండా ఈ సర్వే అనంతరం సదురు పై గ్రామములలో ఇచ్చిన జాయింట్ ఎల్పీఎంలను సబ్ డివిజన్ స్ప్లిటింగ్ చేసుకొనుటకు సచివాలయం/మీసేవ నందు చెల్లించుటకు కట్టవలసిన రుసుమును ఈనెల 20.06.25 నుండి 30.06.25 వరకు రూ 550/- లను,రూ 50 లకు తగ్గించి యున్నారు. కావునజాయింట్ ఎల్పిఎందారులందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకుని మీ గ్రామ సచివాలయం / మీసేవ ద్వారా సబ్ డివిజన్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనదని తాహసీల్దార్ టి సాయి బాబా తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి
# అండగా మురళీ రాజు...
### ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 వేల ఆర్థిక సాయం...

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 19 :**
మండలంలోని ఒమ్మంగి గ్రామానికి చెందిన మట్ల చంద్ర 24 గంటల నొప్పి కారణంగా ఆపరేషన్ చేయించుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు – నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు – ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు వారిని పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుకున్నారు. ఆ పేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందచేసి, ఆ



కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గంటా గంగ బాబు, ముమ్మిడి వీరబాబు, తోలేటి శేఖర్, నార్లంక వెంకన్న బాబు, మంతిన వీరబాబు, గంటా చిట్టిబాబు, గంటా బుజ్జి, సుంకర తమ్మారావు, దారా నూకరాజు, శైలు నాగేశ్వరరావు, షేక్ సత్తిబాబు, చుక్కా రమణ, దేవరపు రాంబాబు, అర్జంపూడి రాంబాబు, ముమ్మిడి రాంబాబు, మాదే రాంబాబు, మట్ల అనిల్, సుంకర రాంబాబు, మిత్తన వీరబాబు, గంటా దుర్గ బాబు, సూరారి వీరబాబు, చెవల వెంకన్న, కందా కృష్ణ, అరటా పండు, కోలా తాతబాబు, యాళ్ల యేసు ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 19:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని టీడీపీ నాయకుడు మేడిది శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతీ రోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. వంట చేసే వారు పరిశుభ్రత పాటించడంతో పాటు తాజా కూరగాయలనే వంటకు వినియోగించాలని, నాణ్యమైన సరుకులను మాత్రమే వాడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దిబ్బిడి రాజబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనాపల్లి అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

- 3 సంవత్సరాల నిండిన పిల్లలను విధిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలి
- జగ్గంపేట ఐసిడిఎస్, సిడిపిఓ,ఎం పూర్ణిమ





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 19:**
3 సంవత్సరాలు నిండిన తమ పిల్లలను విధిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి పిల్లల భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జగ్గంపేట ఐసిడిఎస్, సిడిపిఓ,ఎం పూర్ణిమ పిలుపునిచ్చారు. జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గెద్దనాపల్లి గ్రామంలో ఉన్న 5 వ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ బూసమ్మ అధ్యక్షతన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎం. పూర్ణిమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పూర్ణిమ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేరి ఐదు సంవత్సరాల నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో సంభాషణల విధానం ద్వారా పిల్లల భాషా నైపుణ్యాలను, సామాజిక నైపుణ్యాలను పెంచుతుందన్నారు. బొమ్మలు ఆధారిత ఆటల ద్వారా శారీరక నైపుణ్యం,ఫజిల్ సమస్య పరిష్కారం వంటి ఆటలు, కథలు చెప్పడం ద్వారా ఒకటవ తరగతిలో జాయిన్ అవుటకు చిన్నారులను సంసిద్ధులను చేయడం జరిగిందన్నారు.5 సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ అవుటకు సర్టిఫికెట్ తో పాటు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్, మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ,ఎంఎల్ హెచ్ఓ, సరస్వతి, హెచ్ వి మంగతాయారు. అంగన్వాడీ టీచర్లు, చిన్నారుల తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు మీద ధ్యాస పెట్టాలి

## జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిని

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-19:**
పాఠశాల విద్య పట్ల శ్రద్ధ కలిగి, విద్యార్థులు సెల్ ఫోన్లు వదిలి పెట్టి, చదువుమీద ధ్యాస ఉంచాలని మండల జెడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. గురువారం మండలం లోని మార్టేరు బసంతీ దేవి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో జరిగిన డా. సర్వేపల్లి విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు మంచి మంచి గోల్స్ పెట్టుకొని అందుకు తగ్గట్టుగా చదువులో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్టేరు గ్రామ ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ గణేష్, స్థానిక ప్రముఖులు మట్టా రాము, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆదర్శ విద్యార్థికి జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమస్థానం

**యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా నిర్వహించిన ఆల్ ఇండియా నేషనల్ ఛాంపియన్షిప్ 2025 లో సత్తా చాటిన విద్యార్థులు**

**గోకవరం, పెన్ పవర్, జూన్ 19 :**
గోవాలో జరిగిన యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా నేషనల్ ఛాంపియన్షిప్ 2025 జూన్ 13 నుండి 15 వరకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో మండలంలోని కొత్తపల్లి ఆదర్శ స్కూల్ విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరిలలో విజయం సాధించినట్లు పాఠశాల హెడ్మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రవి మాట్లాడుతూ మా విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొనిఅండర్ 14 విభాగంలో సింగిల్స్ ఫస్ట్ ప్లేస్ ఆర్ దుర్గాప్రసాద్అండర్ 14 డబల్ విభాగంలో ఆర్ దుర్గాప్రసాద్, సెకండ్ ప్లేస్ సాధించారు మరియు అండర్ 17 సింగిల్స్ విభాగంలో ఆర్ రాజ్ కుమార్ ఫస్ట్ ప్లేస్ అండర్ 19 సింగిల్ విభాగంలో ఆర్ ప్రవీణ్ సెకండ్ ప్లేస్ విద్యార్థులుగా సాధించారు. ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ కళాశాలకు జాతీయ స్థాయిలో ర్యాంకుల రావడం జరిగిందని అలాగే ఆదర్శ స్కూల్ విద్యార్థులు ఆటలలో బ్యాట్మెంటన్ విభాగంలో జాతీయస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం వీరి యొక్క కృషికి నిదర్శనమని తెలియజేశారు. కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాట్మెంటన్ వివిధ కేటగిరీలో విజయం సాధించి నేడు పాఠశాలకు వచ్చిన విద్యార్థుల యొక్క సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ చూసి వీరు ఇటువంటి విభాగంలో అత్యున్నత శిఖరాలకు ఎదగాలని




అన్నారు. ఆదర్శ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కనకరాజు సెక్రెటరీ నాగమణి డైరెక్టర్స్ హారిక సంతోష్ , ప్రవళిక సంతోష్ విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిశుభ్రతతో అతిసార వ్యాధిని తరిమికొడదాం

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 19**
పరిసరాల పరిశుభ్రతతో అతిశర వ్యాధిని తరిమికొడదామని పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ డి.సాయి కిషోర్, డాక్టర్ ఎన్.లక్ష్మీ స్నేహ, డాక్టర్ బి.అనంత రామకృష్ణ అన్నారు. జూన్ 16 నుండి జూలై 31 వరకు జరిగే అతిసార నివారణ దినోత్సవాలలో భాగంగా మండలంలోని పెదపల్ల, చొప్పెల్ల పిహెచ్సిల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ గురువారం వారి సమక్షంలో నిర్వహించారు. ముందుగా బాలల్లో ఈ వ్యాధిని గుర్తించే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. ఇందులో ఈ వ్యాధి సోకిన వారికి తల్లిపాలు త్రాగక పోవడం, పల్చటి విరోచనాలు, మూర్ఛ, జ్వరం, మలంలో రక్తం, అరికాళ్ళు అరిచేతులు పసుపు పచ్చ రంగులో ఉండటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నివారణకు శరీర, పరిసరాల శుభ్రతతో పాటు విటమిన్ ఏ, ఓఆర్ఎస్, స్వచ్ఛమైన త్రాగునీరు, తల్లిపాలు వంటి వాటితో నివారించవచ్చు అన్నారు. సోకిన వెంటనే వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిసార వ్యాధి నిర్మూలన దిశగా పురోగతిని వేగవంతం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. అతిసార వ్యాధి రహిత సమాజానికి మనం అందరం కలిసికట్టుగా పాటు పడదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు బి.సూర్యనారాయణ, రాజా అక్కుల, సిహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు,ఎంపీహెచ్ఎస్ లు శివ ప్రసాద్, మణి, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



# యోగాంధ్రా పై ఆత్మీయ సమావేశం

## పడాల రామచంద్ర రెడ్డికి అభినందనలు



**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్-19:**
పెనుమంట్ర మండలం మార్టేరులోని ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్, స్థానిక హై స్కూల్ గ్రౌండ్ మార్నింగ్ స్టార్స్, యూత్ బాస్కెట్బాల్, పి పి ఆర్, సభ్యులు ఆధ్వర్యంలో 21వ తేదీన వైజాగ్ లో ఏర్పాటు చేసిన యోగాఆంధ్ర పై మార్నింగ్ స్టార్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. మార్టేరు పరిసర గ్రామాలలో ఎన్నో యోగ క్లాస్సెస్ నిర్వహించి ఈ నెల రోజులలో ఎన్నో వందల మందికి యోగ శిక్షణ ను ఇచ్చిన స్ఫూర్తి ప్రదాత మన యోగ గురువు అయిన పడాల రామచంద్ర రెడ్డిని సన్మానించడం జరిగింది. ముఖ్యఅతిథిగా వెలగలేరు గ్రామానికి చెందిన నేషనల్ బాస్కెట్బాల్ క్రీడాకారుడు జి ఎన్ వి ఎస్ కృష్ణారెడ్డి (వేణు) విచ్చేసారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారుడు సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ యోగా యొక్క విశిష్టతను తెలియజేశారు. అలాగే గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి,కర్రీ కృష్ణా రెడ్డి,రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికి నిత్యజీవితంలో యోగా యొక్క అవసరాలను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు తమ చుట్టుపక్కల వారిచే యోగా ఆసనాలను అనుసరించటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్నింగ్ స్టార్స్, యూత్ బాస్కెట్బాల్ సభ్యులు, పి పి ఆర్ సభ్యులు,వెలగల సత్తి రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, కణితి మురళి, అల్లం భాస్కర్ రెడ్డి, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి,కర్రీ వినాయక రెడ్డి, మానవతా ప్రెసిడెంట్ కర్రీ కృష్ణా రెడ్డి, వెలగల నగేష్ రెడ్డి, కోణాల వెంకటేశ్వర్ రెడ్డి, నాగ రంగారెడ్డి,నెగ్గిపూడి రాజా,కె.వి, సత్తి సత్తి పండు,బి శ్రీను, తమనంపూడి ఈశ్వర్ రెడ్డి, ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు నరసాపురం డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి,తో పాటు మన యువ క్రీడాకారులు రవితేజ, తేజ, నరేష్,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు వై బి ఏ చైర్మన్ బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం రవాణాదారునికి భారీ జరిమాన

**నేరాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు చెప్పడతాం: ఎక్సైజ్ ఇన్స్పెక్టరు ఎస్. మణికంఠ రెడ్డి**





**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-19:**
పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన యానం మద్యాన్ని రవాణా చేస్తూ ఇటీవల రెండుసార్లు తణుకు ఎక్సైజ్ శాఖ వారి దాడులలో పట్టుబడిన ఇరగవరం మండలం కంతేరు గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకట శ్రీనివాస్ రెడ్డికి ఇరగవరం తాహసీల్దారు ఎం. సుందర రాజు రూ.1.00 లక్ష జరిమానా విధించారు.సదరు జరిమాన గురువారం చెల్లించడం జరిగింది. వివరాలలోకి వెళితే కంతేరు గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకట శ్రీనివాస్ రెడ్డి మార్చి నెల ఏడవ తారీఖున కంతేరు గ్రామంలో హూ%శీ%డై క్రేటా కారులో 43.1 లీటర్ల యానాం మద్యం తరలిస్తూ తణుకు ఎక్సైజ్ శాఖ వారి దాడులలో పట్టుబడటం జరిగింది. తదుపరి అతనిని ఇరగవరం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద లక్ష రూపాయల పూచీకత్తుతో సంవత్సర కాలానికి బైండోవర్ చేయడం జరిగింది. అయితే అతను ఇచ్చిన సత్ప్రవర్తన బాండ్ ను ఉల్లంఘించి తిరిగి మే నెల 26వ తారీకున మరలా యానం నుండి సుంకం చెల్లించన టువంటి మద్యాన్ని టాటా ఇండికా మాంజ వాహనంలో రవాణా చేస్తూ మే నెల 26వ తేదీన తణుకు ఎక్సైజ్ శాఖ వారికి మరొకసారి పట్టుబడటం జరిగింది. ఈ నేపధ్యంలో సదరు నిందితున్ని అతని యిచ్చిన సత్ప్రవర్తన బాండ్ ను ఉల్లంఘించి నందువలన జూన్ 11వ తారీకు ఇరగవరం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎం. సుందర్ రాజు వద్ద హాజరపరచగా , దీనిపై విచారణ అనంతరం లక్ష రూపాయలు జరిమానా విధించడం జరిగింది. సదరు లక్ష రూపాయలు జరిమానాను గురువారం కొవ్వూరి వెంకట శ్రీనివాస్ రెడ్డి చెల్లించడం జరిగిందని తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టరు ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ విధంగా తరుచూ నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి సంబంధిత మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరచటం జరుగుతుంది. అటువంటి వ్యక్తులు మరలా నేరాలకు పాల్పడితే వారిపై భారీ ఎత్తున జరిమానా విధించడం జరుగుతుందని, లేదా జైలు శిక్ష కూడా అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# యోగా వలన ఆరోగ్యం, మానసిక స్థితి, శరీర దారుఢ్యం

## మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 19:**

గురువారం, చీరాల మండలం చీరాల వాడరేవు రోడ్ లోని నగలవనంలో యోగా అవగాహన కార్యక్రమమును నిర్వహించారు.యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రపంచం అంతా జరుపుకుంటుందని అన్నారు.యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వీకులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. గతంలో గుజరాత్




రాష్ట్రంలో లక్ష 53 వేల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదైనదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో యోగా కార్యక్రమాలను మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూన్ 21న ఆంధ్రప్రదేశ్ లో 2 కోట్ల మందితో ప్రతి జిల్లాలో, మండలంలో, గ్రామాలలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రామాపురం బీచ్ మరియు సూర్యలంక బీచ్ లో పెద్ద ఎత్తున 10 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ఆర్థికంగా, సంక్షేమంగా భారతదేశం వికసిత్ భారత్ వైపు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా, మానసిక సమతుల్యతతో ప్రజలు మరింత దృఢంగా ఉండటం కోసం యోగాను మనం నిర్ణయించుకున్నామని ఆయన అన్నారు. యోగాంధ్రకు సమాంతరంగా ప్రజల దగ్గర సౌభాగ్యమే కాకుండా మంచి మనసు, శరీరం, ఆరోగ్యం ఉండాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ తో పాటు యోగాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ యోగాను అలవాటు చేయడానికి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. యోగా వలన మేలు జరుగుతుందని, ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలను కొంతవరకు తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ యోగ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై మరియు అధికారులపై ఉందని అన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో భారీ ఎత్తున 5 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో అంగన్వాడీలను ఆకస్మిక తనిఖీ

## సిడిపిఓ ప్రసన్న

**చల్లపల్లి, పెన్ పవర్, జూన్, 19:**

మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ గా ఇటీవల బాధ్యతల స్వీకరించిన ప్రసన్న గురువారం ఉదయం చల్లపల్లిలో అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఆమె అంగన్వాడీ కేంద్రాలకు చేరుకుని ఆయా కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశీలించడంతోపాటు అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారు లతో కొద్దిసేపు గడిపి వారి నుండి పలు ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్నారు అంగన్వాడి రికార్డులను పరిశీలించడంతోపాటు ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న ఆహార నిల్వలను పరిశీలించారు. పిల్లల తల్లులను కలిసి అంగన్వాడి సమయపాలన పాటిస్తున్నది లేనిది ప్రభుత్వం నుండి అందిస్తున్న ఆహార పదార్థాలను సక్రమంగా అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు.ప్రతినెలా అంగన్వాడీలో ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా పిల్లలను అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ నిర్వహణతో పాటు పిల్లలకు ఆటపాటలు నేర్పిన విధానాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి 13 మరియు 1నెంబర్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించగా ఐసిడిఎస్ చల్లపల్లి సెక్టర్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి లక్ష్మీపురం సెక్టర్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ లతోపాటు అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పూడుకుపోయిన పంట కాలువులను తక్షణమే తవ్వించాలి

## - నారుమడులకు నీరు అందక కిర్లంపూడిలో పలువురు రైతులు ఆందోళన





**కిర్లంపూడి,పెన్ పవర్,జూన్ 19:**

పూడుకుపోయిన పంట కాలువలను తవ్వించి, ఖరీఫ్ పంటకు నారుమడులు వేసుకునేందుకు తక్షణమే నీరందించాలని మండల కేంద్రమైన కిర్లంపూడి రైతులు గురువారం అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కిర్లంపూడి గ్రామంలో చేరీ కాలువ గడ్డితోను, మట్టితోను పూడుకుని పోయి నీరు పారే పరిస్థితులు లేవన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రైతులు చందాలు వేసుకుని జెసిబి తో కాలువలు తవ్వించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి రైతులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందడం లేదన్నారు. చేరీ కాలువపాటు, సానా వారి కాల్వ, పద్మనాభం గారి కాలువ, రాజ చెరువు కాలువతోపాటు,కిర్లంపూడిలో ముఖ్యమైన అన్ని కాలువలు పూడుకు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని కాలువల వద్ద బల్లలు లేకుండా పోయాయని వాపోయారు. ఇలా అయితే రైతులు పంటలు ఎలా పండించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూడుకుపోయిన పంట కాలవలపై దృష్టి సారించి నారుమడులకు నీరు అందించాలని కోరారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారి, తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కరణం వెంకటేశ్వరరావు, పెంటకోట శ్రీరామచంద్రమూర్తి, రుద్రారపు ప్రసాదు,మొల్లేటి శ్రీను,రుద్రారపు భూలోక, పెంటకోట శ్రీను,ఎన్ వీరబాబు, కాపుశెట్టి రాంబాబు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గిరిజనులకు తీరని రహదారి కష్టాలు

## ఎన్నికల వాగ్దానాన్ని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 19:**

మైదాన ప్రాంతాల నుంచి ఏలేశ్వరం మీదుగా గిరిజన మండలాలకు పయనించే గిరిజనులకు రహదారి కష్టాలు ఇప్పట్లో తీరేటట్లు లేవు. సుమారు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఏలేశ్వరం మీదుగా అడ్డతీగల, వై రామవరం, రాజవొమ్మంగి, కేడీపేట అనేక గిరిజన గ్రామాలు ప్రధాన రహదారిగా ఉండే నర్సీపట్నం రోడ్డు తునాతునకలు అయిందని చెప్పాలి. రహదారిపై ఎక్కడ చూసినా పెద్దపెద్ద గోతులు పడి చిత్రమైంది. ఆర్ అండ్ బి రహదారులు కొన్నిచోట్ల వేసినప్పటికీ, ఏలేశ్వరం మండల పరిధిలోని రమణయ్యపేట గిరిజన గ్రామం నుండి జె అన్నవరం వరకు గల సుమారు 11 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి మూడు దశాబ్దాలుగా మోక్షం కలగలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రతిసారి రాజకీయ నాయకులు ఈ ప్రాంతంలో ఓట్లు అడగడానికి వచ్చేటప్పుడు రహదారి నిర్మాణం కోసం నాయకులను నిలదీయడం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత రమణయ్యపేట నుండి జె. అన్నవరం వరకు గల రోడ్డును నిర్మిస్తామని హామీలు ఇవ్వడం, నెగ్గిన వెంటనే రాజకీయ నాయకులు మొఖం చాటేయడం సర్వసాధారణమైపోయింది. 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ నుంచి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా నెగ్గిన వరుపుల సత్యప్రభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 11 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులతో రమణయ్యపేట గ్రామం వద్ద రోడ్డు నిర్మాణ పనులు టెంకాయ కొట్టి ప్రారంభించారు. జిల్లాలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లన్నీ ఒకే కాంట్రాక్టర్ ఇవ్వడంతో గత వైయస్సార్ ప్రభుత్వం చేసిన పనులకు చెల్లిగా కూడా ఇవ్వలేదని కాంట్రాక్టర్ వాపోయాడు. ఎమ్మెల్యే సత్య ప్రభ చొరవతో ప్రభుత్వం తో కాంట్రాక్టర్ ఒప్పందం పడి మళ్లీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు ఉపక్రమించాడు. అన్ని మెటీరియల్ కాస్ట్ లు పెరిగిపోవడంతో పాత అంచనాలతో రోడ్లు వేయలేనని , తనది ఇవ్వవలసిన పాత బకాయి 21 కోట్లు తక్షణమే ప్రభుత్వం చెల్లించి, నూతనంగా నిర్మించవలసిన రమణయ్యపేట నుండి జె. అన్నవరం వరకు గల సుమారు 11 కిలోమీటర్ల రోడ్డుకు సుమారు 22 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అవి కూడా ప్రభుత్వం ఫైనాన్షియల్ అనుమతులు మంజూరు లో పెడితే నూతనంగా రోడ్డు నిర్మించగలనని, లేనిపక్షంలో ఈ కాంట్రాక్ట్ ను వదులుకుంటానని సదరు కాంట్రాక్టర్ భీష్మించుకు కూర్చున్నాడని విశ్వాసనీయవర్గాల సమాచారం. ఇప్పటికే 11 కిలోమీటర్ల మేర ఎర్త్ వర్క్ పాక్షికంగా చేసిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని మరో షరతు కాంట్రాక్టర్ విధించినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఆ పనిని మరో కాంట్రాక్టర్ చేపట్టడానికి వీలు లేకుండా పోయింది.

పాత కాంట్రాక్టర్ ససేమిరా పనులు చేసేది లేదంటున్నాడు. చేసేదేమీ లేక ఎన్డీఏ ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వ అధికారులు తల లు పట్టుకు కూర్చున్నారు. ప్రజల నుంచి ఎన్నిసార్లు ధర్నాలు, నిరసనలు చేసినప్పటికీ నూతనంగా రోడ్డు నిర్మాణం జరిగేటట్లు లేదు. గిరిజనులకు మరికొంత కాలం ప్రయాణ కష్టాలు తప్పేటట్లు లేవు. ఏదేమైనా గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్యం, నిత్యం ప్రధాన అవసరాలకు మైదాన ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ ఆర్ అండ్ బి రహదారి తప్ప మరే మార్గం లేదు. కావున ఏలేశ్వరం మీదుగా వెళ్లే నర్సీపట్నం రోడ్డు వెంటనే పునర్ నిర్మించి గిరిజనుల కష్టాలు తీర్చాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ 2024 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## యోగ సభ ఆధ్వర్యంలో యోగ ర్యాలీ

# అవగాహన సదస్సు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం,జూన్,19:**

ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని యోగా గురువులు ఘంటసాల గుర్నాథ్ బాబు పేర్కొన్నారు.యోగాంధ్ర లో బాగంగా గురువారం ఉదయం నగరంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో యోగ శిక్షణా కార్యక్రమం జరిగింది.ఎపి యోగ సభ, మచిలీపట్నం యోగా గురువులు గురునాధబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాస్మోపాలిటన్ క్లబ్ సెక్రటరీ వాలిశెట్టి రవి, సభ్యులు స్థానిక నాయకులు మాదివాడ రాము నగర ప్రజలు యోగాసనాలు వేశారు.అనంతరం జరిగిన యోగా అవగాహన సదస్సు లో యోగా ప్రాముఖ్యత గురించి గురునాధబాబు, మాదివాడ రాము వివరించారు. నిత్యం యోగా ఆచరించి ప్రతి ఒక్కరు ఆరోగ్య ప్రయోజనాలు పొందాలన్నారు.అనంతరం కాస్మోపాలిటన్ క్లబ్ నుండి బయలుదేరి యోగ చేద్దాం ఆరోగ్యంగా ఉందాం, మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంచుకుందాం, ప్రాణం ఉన్నంతవరకు ప్రాణాయామాలు చేద్దాం ౹ ఆయుష్షు ఉన్నంతవరకు ఆసనాలు వేద్దాం అనే నినాదాలతో నగర వీధుల్లో యోగా ర్యాలీ నిర్వహించారు.



# జనసేన బలోపేతానికి పంచాయతీ కమిటీల కృషి అవసరం

- అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్
- కోర్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 19:**జనసేన పార్టీ ఆదేశాల మేరకు అరకు పార్లమెంటు పరిధిలోని పాడేరు నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న పంచాయతీ కమిటీలు పార్టీ బలోపేతానికి అంకితంగా పనిచేయాలని అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్,కోర్ కమిటీ సభ్యుడు గొర్లె వీరవెంకట్ పిలుపునిచ్చారు. వీరవెంకట్ మాట్లాడుతూ,డాక్టర్ వంపూరు గంగులయ్య నేతృత్వంలో ఈ కమిటీలు ఏర్పడుతున్నాయనీ "జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ యొక్క స్పష్టమైన దిశానిర్దేశంతో, ప్రతి కార్యకర్త నైతికత, నిజాయితీతో పనిచేయాలి. గ్రామస్థాయిలో పంచాయతీ అధ్యక్షులు బాధ్యతతో వ్యవహరించి గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి," అని అన్నారు.పార్టీని రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే దిశగా గ్రామస్థాయిలోనే పునాది వేశామన్నారు. గ్రామాలలో అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని, కూటమి ప్రభుత్వం దృష్టికి ప్రజల సమస్యలు తీసుకెళ్లి పరిష్కారాలు సాధించాలని సూచించారు.ఇలాంటి సంఘటితమైన కార్యకలాపాల ద్వారానే జనసేన ఒక విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా ఎదగగలదని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అతిపెద్ద ప్రాంతీయ పార్టీగా జనసేన పార్టీ విస్తరించబోతుందని పవన్ కళ్యాణ్ గారి శ్రమ ప్రజల కోసం ఆయన చేస్తున్నటువంటి కృషినీ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క కార్యకర్త బలంగా పని చేయాలని అలా పని చేసినప్పుడే పార్టీ బలంగా విస్తరిస్తుందని వీరవెంకట్ ధీమా వ్యక్తం చేశారు.

# రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి సీట్లు పెంచాలి

టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ వడేలు పాండురాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ కేంద్రంలో గల గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి పిల్లల జాయినింగ్ కొరకు సీట్లను పెంచాలని గూడెం కొత్త వీధి మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ వడేలు పాండురాజు ఒక ప్రకటనలో కోరారు. చాలామంది బాలబాలికలు ఆరవ తరగతి అడ్మిషన్ల కొరకు ఎదురుచూస్తున్నారని పరిమిత సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవడంతో మిగిలిపోయిన పిల్లలు ఎక్కడ జాయిన్ అవ్వాలో తెలియక సతమతం అవుతున్నారని అన్నారు. అధిక శాతం మంది పిల్లలు రింతాడ జి టి డబ్ల్యూ హెచ్ పాఠశాలలో జాయినింగ్ అవటానికి ప్రయత్నం చేస్తున్నారని కావున విద్యాశాఖ అధికారులు స్పందించి ఆరవ తరగతి అడ్మిషన్లు కొరకు సీట్లను పెంచాలని కోరారు.అలాగే మండలంలో గల అన్ని హై స్కూల్ లలో సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంకిపాటి గిరిబాబు,వాంద్రంగి సత్యనారాయణ పాల్గొన్నారు.

# పీఎం జన్ మన్ గృహాలబ్ధిదారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

- గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో 2023-24, అలాగే 2024-25 సంవత్సరాలకు గాను 3507 పీఎం జాన్మన్ గృహాలు మంజూరు చేయటం జరిగిందని అందులో 2604 మంది గృహ లబ్ధిదారులకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఇంకా 1438 మంది గృహ లబ్ధిదారులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని గూడెం కొత్తవీధి మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న పీఎం జాన్మన్ గృహ లబ్ధిదారులు వారం రోజులలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. లబ్ధిదారుని యొక్క ఆధార్ కార్డు, భార్యాభర్తల యొక్క జాబ్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ గృహ నిర్మాణ శాఖ కార్యాలయానికి లబ్ధిదారులు తీసుకువస్తే వెంటనే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పంచాయతీ సచివాలయాల్లో కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని కావున రిజిస్ట్రేషన్లు చేయించుకొని పీఎం జాన్ మాన్ గృహాలబ్ధిదారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న లబ్ధిదారులకు మాత్రమే గృహ నిర్మాణానికి ప్రభుత్వం అదనంగా పెంచిన లక్ష రూపాయలకు అర్హులు అవుతారని తెలిపారు. కావున రిజిస్ట్రేషన్ చేయించుకొని పీఎం జాన్మన్ గృహ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కె.కోడిసింగి గ్రామాలలో దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం







ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపు పేట పంచాయతీలో స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జన జాతీయ గౌరవ వర్ష్ వేడుకలలో భాగంగా దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ప్రతి ఆదివాసీ కుటుంబానికి పక్కా ఇల్లు, తాగునీటి సరఫరా, విద్యుత్, మరియు ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం. ఆర్థిక స్వావలంబన: కౌశల అభివృద్ధి, స్వరాజ్య ఉపాధి అవకాశాలు, మరియు వ్యవసాయ సహాయం ద్వారా ఆదివాసీ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం. విద్య %ఉ% ఆరోగ్యం: ఆదివాసీ విద్యార్థులకు గుణాత్మక విద్య, స్కాలర్‌షిప్‌లు, మరియు ఆరోగ్య సేవలు అందించడం. మౌలిక సదుపాయాలు: ఆదివాసీ గ్రామాలకు పక్కా రోడ్లు, మొబైల్ కనెక్టివిటీ, మరియు ఆరోగ్య, పోషణ, మరియు విద్యా మౌలిక సదుపాయాలు అందించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, కూటమి నాయకులు బోండ్ల చిరంజీవి, ఉపసర్పంచ్ గంగాధర్, పేసా కమిటీ సభ్యులు,ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "మా తోట" రైతులకు మొక్కల పంపిణీ:గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ







**గూడెం కొత్తది,పెన్ పవర్,జూన్ 19:**గిరిజన ప్రాంతాల్లో రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా "మా తోట" ప్రాజెక్ట్ కింద మొక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని గిరిజన వికాస్ సెక్రటరీ ఎన్.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు.నాబార్డ్ సహకారంతో గూడెం కొత్తది మండలంలోని దేవరపల్లి, గూడెం కొత్త వీధి పంచాయతీల పరిధిలోని 16 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. మొత్తం 500 మంది రైతులను ఎంపిక చేసి,వారికి పండ్ల మొక్కలు అందజేస్తున్నామని చెప్పారు.ప్రతి రైతుకు 37 సపోటా మొక్కలతో పాటు జామ, వాక్కాయిలు వంటి వివిధ పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.గత వారం రోజులుగా ఈ మొక్కల పంపిణీ కొనసాగుతుండగా, నాటేందుకు రైతులు ముందుకొస్తున్నారని తెలిపారు. గత ఏడాది మొదటి విడతలో వందలాది మంది రైతులకు మొక్కలు అందజేయగా, ఇప్పుడు మిగిలిన రైతులకు పంపిణీ జరుగుతోంది.మొక్కలు ఎదుగకపోయిన రైతులకు "గ్యాప్ ఫిల్లింగ్" కింద నాలుగు మొక్కలు ప్రతినివేశంగా ఇచ్చామని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున ఈ సమయం నాటేందుకు అనుకూలంగా ఉందని, రైతుల సానుకూల స్పందనతో కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గాలి అనంతలక్ష్మి, కష్ట కోఆర్డినేటర్లు వనపల్లి జోగరాజు, మొట్టడం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన విలువలతో కూడిన జీవితాన్ని అందించే సాధనం విద్య

- మనిషి జీవితాన్ని నేర్పే సాధనం విద్య
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**బిమిలి, పెన్ పవర్, జూన్ 20 :**మనిషికి ఉన్నతమైన విలువలతో కూడిన జీవితాన్ని అందించే సాధనం విద్యేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు సర్వేపల్లి రాధాక్రిష్ణ పేరుతో అందించే విద్యా కిట్లను భీమిలి జోన్ 3వ డివిజన్ లో ఉన్న ఫిషర్మెన్ కోలనీ ప్రాధామికోన్నత పాఠశాలలో గంటా నూకరాజు చేతులమీదుగా అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్య వ్యక్తి వికాసానికి, ఎదుగుదలకు ఉపయోగపడుతుం దని అన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా సహకరిస్తుందని అన్నారు. గత వైసిపీ ప్రభుత్వం ఇంట్లో ఒక పిల్లాడికి మాత్రమే ఆర్థిక సహకారం అందించేవారని కానీ నేడు కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సహకారం అందించామని అన్నారు. అదేవిదంగా విద్యా కానుక కిట్లను నాణ్యతతో ముడిపడే విధంగా తయారు చేసి అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు పాఠశాలలో సన్నబియ్యంతో ఆహారభద్రత కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సహకారన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, పైడిపల్లి నర్సింగరావు, వియ్యపు పోతురాజు, గండిబోయిన పోలిరాజు, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, పీరుపిల్లి రాజు, విద్యా కమిటీ చైర్మన్ మద్దిల శ్రీను, ఉపాధ్యా యులు రామకృష్ణ, సతీష్ మరియు తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంకర ఆనందకు మార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 19 :**విశాఖ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వంకర ఆనంద కుమార్ నియమితు లయ్యారు ఈ మేరకు ఆంధ్ర రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ఆమోదం తెలుపు తూ ఉత్తర్వులు జారి చేశారు కాంగ్రెస్ పార్టీ నగరఅధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు చేతుల మీదుగా ఆనంద కుమార్ నియామక పత్రం స్వీకరించారు అలాగే సంయుక్త కార్యదర్శి గా కొండపల్లి శ్రీనివాసరావు నియమితులయ్యా రు. ఆనంద్ కుమార్ 49వ వార్డు ప్రెసిడెంట్ గా ఉన్న తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియ మించినందుకు పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వర్మ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సంద ర్భంగా ఆనంద్ మాట్లాడుతూ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా తనకు ఇచ్చిన ఈ బాధ్యత ను నిబద్ధతతో నిర్వర్తిస్తానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపా రు సంయుక్త కార్య దర్శిగా నియమితులైన కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందుగా పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలకు మరియు విశాఖ జిల్లా అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

నగర కాంగ్రెస్ కమిటీలో స్థానం కల్పించినందుకు పార్టీ నాయకుల ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి కి తన వంతు బాధ్యతను నెరవేరుస్తా నని ఆయన తెలిపారు.

ఈ కార్య క్రమంలో డీసీసీ అధ్యక్షులు ఏ వీ వర్మ రాజు తో నియోజక వర్గ సమన్వయ కర్తలు కే వీ సూర్యనారాయణ ,సవరవిల్లి రామ కృష్ణ ,వైస్ ప్రెసిడెంట్లు మధుసూదన రావు కస్తూరి వెంకట రావు,భుకారి మహమ్మద్,మహిళా నాయకు లు,వార్డు ప్రెసిడెంట్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలకు మద్దతుగా పోలీసుల తీరు

- ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విశాఖ.
- ఫీజుల దోపిడీకి మద్దతుగా అత్యుత్సాహంగా ప్రవర్తించిన పోలీసుల తీరు
- విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్ ఫీజుల దోపిడి అరికట్టాలి
- ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలి.
- ఏ.ఐ ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం.నాగరాజు.




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 19 :**ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఆచిల్ మెట్ట శ్రీ చైతన్య సాయి సుధా క్యాంపస్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజులి మాట్లాడుతూ విజయవాడ బందర్ రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఇందిరా భవన్ క్యాంపస్ లో బుక్స్, యూనిఫా మ్ , బ్యాగ్, షూస్, ఎటువంటి ఎమ్మార్పీ రేట్ లేకుండా విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా కళాశాల పేరుతో ముద్రించి వేల రూపాయలు తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసు కోవాలని స్థానిక ఆర్.ఐ.ఓ కి ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు తెలియచేయడం జరిగింది. ఆర్ ఐ ఓ కళాశాలకు చేరుకునే సమయంలో అక్కడ ఉన్నటువంటి మాచవరం పోలీసులు విద్యాశా ఖ అధికారి వచ్చే లోపు క్యాంపస్ ఖాళీ చేసి వెళ్లాలని ఫీజులు దోపిడీకి మద్దతు పలుకుతూ ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకుల పై అత్యుత్సాహం ప్రదర్శించి బూటు కాళ్లతో తన్ని బయటకు నట్టేసి పరిస్థితి నెలకొంది. విద్యార్థి సంఘం నాయకులు ఎంత చెప్పినా వినిపించుకోకుండా స్టేషన్కు తరలించి అక్రమ కేసులు పెట్టినట్టు తెలిపారు.ఈ వైఖరిని ఏ.ఐ.ఎస్.ఎఫ్ విశాఖ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఫీజుల దోపిడీ అరికట్టవలసిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థ అయినటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థ ఫీజుల దోపిడీకి పోలీసులు మద్దతు ప్రకటించడం దేనికి నిదర్శనం అని నిలదీశారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్లి గారు బాధ్యతలు తీసుకున్నది విద్యార్థుల పక్షాన ఉన్నటువంటి ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయ కులపై కేసులు పెట్టీ శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాయడానికా అని ప్రశ్నించారు. గతంలో మీ విద్యార్థి సంఘం నాయకులు మాతో కలిసి ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించిన రోజులు గుర్తు లేవా అని అన్నారు.పనిచేసిన ఈ పోలీ సుల వైఖరిని మంత్రి నారా.లోకేష్ ,హోంమంత్రి అనిత ఖండించి ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని విద్యార్థుల పక్షాన్న నిలబడాలన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కూడా ఈ ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకత్వం విద్యార్థుల పక్షాన పోరాడుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. తక్షణమే ఫీజుల దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య,నారాయణ,ఇతర ప్రైవేట్, కార్పొరేట్ లాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి శేఖర్, సహాయ కార్యదర్శులు మౌనిక, హేమానంద్, సమితి సభ్యులు అభి, గణేష్, సూర్య, మధు, అశోక్, వినయ్, ఆకాష్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజలకు,యోగా ఔత్సాహికులకు వసతులు, మౌలిక సదుపాయాల కల్ప న





- యోగాంధ్ర ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూడండి
- రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్

**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూన్ 19.** :విశాఖ వేదికగా యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగం గా జూన్ 21న విశాఖ బీచ్ ప్రాంతాల్లో నిర్వహిం చనున్న 11 వ అంతర్జాతీయ దినోత్సవం కార్య క్రమం ఏర్పాట్లలో ప్రజలకు ,యోగా ఔత్సాహి కులకు వసతులు, మౌలిక సదుపాయాల కల్ప నలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమై న చర్యలు చేపట్టాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ .సురేష్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయ న కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. సంపత్ కుమార్, జీవీ ఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్, ఇతర జీవీఎంసీ అధికారులతో కలిసి ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద యోగా ప్రధాన వేదిక, పార్కు హోటల్, తేనేటి పార్కు, సీతకొండ ,ఏ వన్ గ్రాండ్, తిమ్మా పురం తదితర పరిసర ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాటులను, త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్లు,పారిశుధ్య పనులు, లైటింగ్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడు తూ నగరంలో నిర్వహించే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. యోగా కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున నగరంలో పలుచోట్ల తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొ డ్లను పరిశీలించి పనులు ఎంతవరకు పూర్త య్యాయో అని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికా రులను ఆరా తీశారు. మరుగుదొడ్లలో నిరంత రం సమృద్ధిగా నీరు ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. యోగ కంపార్ట్మెంట్లల వద్ద తాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటిలో నిరంతరం నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలందరూ ఆయా పాయింట్ల కు వద్దకు రాత్రి వస్తున్నందున లైటింగ్, మరుగు దొడ్ల ,తాగునీరు పారిశుధ్యంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశిం చారు ప్రతి ప్రాంతంలో అధిక సంఖ్యలో పారిశు ధ్య కార్మికులను, అధికంగా అవసరమాకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిత్యం పారిశు ధ్యం పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వ్యర్థాల లేకుండా రోడ్లను , పరిసరాలను పరిశుభ్రపరచా లని అధికారులను ఆదేశించారు. విశాఖ ఖ్యాతి దిశగా యోగా ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమా న్ని జయప్రదం చేసేందుకు అవసరమగో కార్యక్ర మాలను జీవీఎంసీ తరఫున ఏర్పాటు చేయాల ని అధికారులకు ఆయన ఆదేశించారు ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరులు కృష్ణారావు కె.వి.ఎన్. రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్లో పదవ తరగతి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

- చదువు మానిన వారికి చక్కని అవకాశం
- జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 19:**2025-26 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, అమరావతి (ఏపిఓఎస్ఎస్) ద్వారా నిర్వహించబడు ఓపెన్ 10వ తరగతి మరియు ఓపెన్ ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం సంచాలకులు వారు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ఒక ప్రకటనలో తెలిపారు.చదువు మధ్యలో మానేసి బడికి, కాలేజీకి దూరమైన వారికి, అదేవిధంగా పాఠశాలల్లో, కాలేజీల్లో చదువుకునే అవకాశం లేని బాలబాలికలకు మరియు వయోజనులకు ఇది సువర్ణావకాశం.అత్యంత సరళమైన విద్యా విధానం. సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి అని, ఇష్టమైన ఏవైనా 05 సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేయవచ్చునని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు అభ్యాసకుల ఇంటికే పంపించబడును అన్నారు. డిజీ లాకర్ సౌలభ్యం : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి ఎస్ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్లు డిజీ లాకర్లో అందుబాటులో ఉంచబడును అన్నారు. ఓపెన్ 10వ తరగతిలో చేరుటకు అర్హతలు చదవగలిగిన మరియు వ్రాయగలిగిన పరిజ్ఞానం కలిగి ఆగస్టు 31, 2025 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారందరూ అర్హులే. గరిష్ట వయోపరిమితి లేదు.అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్లో చేరుటకు అర్హతలు 10వ తరగతి పాస్ అయి ఆగస్టు 31, 2025 నాటికి 15 సంవత్సరాలు నిండిన వారందరూ అర్హులే. గరిష్ట వయోపరిమితి లేదు అన్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత కొరకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన నాటి నుండి 02 సంవత్సరములు అంతరం ఉండాలి.ఆసక్తి గల అభ్యర్థులు %ఋఋఋఖజూశీజూవఅంఎప్త్రశీశీ్రీ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.అడ్మిషన్లు ప్రారంభ తేదీ12-06-2025,
అడ్మిషన్లు ఆన్ లైన్ లో సబ్మిట్ చేయుటకు చివరి తేదీ. 30-07-2025.అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేదీ. 31-07-2025.రూ 200/- లేటు ఫీజుతో అడ్మిషన్లు ఆన్ లైన్ లో చేయడానికి చివరి తేదీ.15-08-2025 ఈ అవకాశాన్ని ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని నోటిఫికేషన్లో తెలిపారు.

# ఎదుటివారి కష్టాన్ని తన కష్టంగా భావించి

- మృతురాలి అంత్యక్రియలకు డాక్టర్ కందుల ఆర్థిక సహాయం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 19** :ఒక కుటుంబ సభ్యుడిగా అండగా నిలిచి అన్ని తానై తన పరిధి మేరకు సహాయం చేస్తున్న వ్యక్తి విశాఖ దక్షిణ నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు 32వ వార్డు అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతానికి చెందిన అప్పల నరసమ్మ అనే మహిళ మృతి చెందింది విషయం తెలుసుకున్న వెంటనే డాక్టర్ కందుల నాగరాజు అక్కడికి వెళ్లి ఆ కుటుంబా న్ని ఓదార్చి అంత్య క్రియలకు ఆర్థిక సహాయం చేశారు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటు లో ఉంటానని మీలో ఒకడిగా మీ కుటుంబ సభ్యుడిగా మీకు అండగా నిలుస్తా నని ఆయన హామీ ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డు ను మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళుతున్నట్లు చెప్పారు ప్రజా సమస్యలతో పాటు వార్డు సమస్యలను కూడా తక్షణమే పరిష్కరిం చేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని వెల్ల డించారు తాను ప్రజల మనిషినని,ప్రజల మంచి కోసం ఏదైనా చేయడానికి తన సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నీల బాబు,రమేష్,ఆది బాబు దక్షిణ నియోజకవర్గా జనసేన యువ నాయకులు, 32వ వార్డు ఇంచార్జ్ కందుల బద్రీనాథ్,కందుల కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో జిల్లాకు 06 బహుమతులు



జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చిన విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జూన్ 19 :** యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా విజయవా డలోని గుంటుపల్లి వద్దనున్న డాన్ బాస్కో స్కూల్ లో జూన్ 16, 17వ తేదీన నిర్వహించిన యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో 13 విభాగాల్లో 06 స్థానాల్లో మూడు ప్రథమ, రెండు ద్వితీయ, ఒక తృతీయ స్థానాలను సాధించి జిల్లాకు అపూర్వమైన గుర్తింపు తెచ్చిన విజేతలను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అభినందించారు.
విజేతలుగా నిలిచినవారు 19 -35 ఏళ్ల వయసుగల వారి మధ్య జరిగిన పోటీల్లో యోగ స్లోగన్ లో ద్వితీయ స్థానం సాధించిన అలేఖ్య, అలాగే యోగ పోస్టర్లో తృతీయ స్థానం సాధిం చారు, యోగ క్విజ్ పోటీలో డి.ప్రియాంక 10- 18 సంవత్సరాల వయసులో సాధించా రు , అలాగే యోగా పెయింటింగ్ లో షితేజ మొదటి బహుమతి సాధించారు,యోగ పోస్టర్లో పి భవిత ద్వితీయ స్థానం సాధించారు, మరియు 35 సంవత్సరాల పైబడిన సింగర్ నైస్ట్ గ్రూప్ ఈవెంట్ లో మొదటి బహుమతి సాధించినారు, మొత్తంగా అనకాపల్లి జిల్లా మూడు ప్రథమ స్థానాలు , రెండు ద్వితీయ బహుమతులు , ఒక తృతీయ బహుమతి సాధించారాని జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి ఎల్ వెంకటరమణ తెలిపారు
విజేతలకు బహుమతులు అందించిన మంత్రు లు,జిల్లా నుంచి వెళ్లి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభ చూపించి బహుమతులు పొందిన విజేతలకు విజయవాడలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీష చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. వీరందరినీ మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీసా ప్రత్యేకంగా అభినందించారు. విజేతుల ను అభినందించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్
రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్క రిని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, డి ఆర్ వో సత్యనారాయణ రావు విజేతలను అభినందిం చారు విజేతులకు అండగా రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రత్యేక బస్సులో జిల్లా విజేతులను తీసుకుని వెళ్లి విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి సదుపాయాలు కల్పిస్తూ జిల్లా క్రిడాల శాఖ అధికారి ఎల్ వెంకటరమణ అండగా ఉన్నారు

# రాష్ట్రస్థాయి యోగ పోటీలలో అల్లూరి జిల్లా విద్యార్థికి మూడవ స్థానం

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్19:** ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన యోగ పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి యోగ పోటీలలో మూడవ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు.పాడేరు మండలం వంతాడపల్లి గ్రామానికి చెందిన గుజ్జెలి ధాత్రిక వ్యాసరచన జూనియర్స్ పోటీలో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించింది.ఈమె గ్రామ మండల జిల్లా స్థాయిలో గెలపొండి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించింది. జిల్లా అధికారులతో పాటు పలువురు ఆమెను అభినందిస్తున్నారు.



# మేయర్ పీలా శ్రీనివాసరావు యోగ క్రియలలో పాల్గొని అందరికీ స్ఫూర్తి

## రాష్ట్ర మంత్రులతో యోగాలో పాల్గొన్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 19 :** విశాఖ వేదికగా జూన్ 21 న నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం విశాఖ ఆర్కే బీచ్ విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ప్రధాన యోగ వేదిక వద్ద యోగా కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రహదారులు భవనాల శాఖమంత్రి బిసి జనార్దన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి , ఆరోగ్యశాఖ స్పెషల్ సెక్రటరీ ఎం. తిరుమల కృష్ణ బాబు, ఎమ్ . ఎ అండ్ యు డి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ .సురేష్ కుమార్, ఆయుష్ సెక్రటరీ రాజేష్ కోటెచా , విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరే%శీ%దిర ప్రసాద్ లతో కలిసి నగర మేయర్ పీలా శ్రీనివాసరావు యోగ క్రియలలో పాల్గొని అందరికీ స్ఫూర్తినిచ్చా రు. అనంతరం జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సరేష్ కుమార్ తో కలిసి యోగా కార్యక్రమాలకు సంబంధించి బీచ్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న విశాఖలో నిర్వహిస్తున్నందున ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర రాష్ట్ర మంత్రులు, అధికారులు తో పాటు దాదాపు 5 లక్షల మంది యోగ ఔత్సాహికులు, ప్రజలు పాల్గొంటున్నందున నగరంలో పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలుగకుండా అవసరమగు మౌలిక సదుపాయాలు మీ కల్పిస్తూ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాల ని, పబ్లిక్, మొబైల్ టాయిలెట్లు , రోడ్లు నిత్యం పరిశుభ్రంగా ఉంచేలా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని , జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సరేష్ కుమార్ ను ఆదేశించారు. నగరం లో యోగా నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలు సౌక ర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఎం.పీ భరత్కు విన్నపం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 19:**విశాఖ ఉక్కులో తొలగించిన కాంట్రాక్టు కార్మికు లను విధులు లోకి తీసుకోవాలి అని స్టీల్ టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో విశాఖ పార్లమెం ట్ సభ్యులు భరత్ విన్నపం విశాఖ ఉక్కులో ఉపాధి కోలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉక్కు కాంట్రాక్టు కార్మికులు విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ కి సమ్మె లో పాల్గొన్న వారి అందరినీ మరలా విధులు లోకి తీసుకోవాలి అని కోరడం జరిగింది అలాగే కొత్తగా చాలామందిని మా స్థానం లో జాయిన్ చేస్తున్నారు అని చెప్పడం జరిగింది పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ మాటలు ఆడుతూ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కా రం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది స్టీల్ టి ఎన్ టి యు సి అడిసినల్ సెక్రటరీ నామాల శ్రీకాంత్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు అధిక సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు

# యోగాంధ్రకు భారీగా బస్సులు. ఏర్పాటు.



**పెన్ పవర్ హుకుంపేట జూన్ 19** విశాఖపట్నం జరగబోతున్న యోగా ఆంధ్ర కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి బస్సు సౌకర్యాలు కల్పించింది ప్రభుత్వం కాగా ఉమ్మడి విశాఖ జిల్లాకు. దాదాపు 1500 బస్సులకు. పైనే ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం నుంచి తిరుపతి నుంచి కూడా బస్సులను 11మండల కేంద్రాలకు తరలించారు. దీంతో స్కూల్ ఆవరణలో ఖాళీ ప్రదేశాలు బస్సులతో నిండిపోయాయి.

# వాసుపల్లి కార్యాలయంలో పూర్వ వైభవం

- సందడి చేసిన నూతనంగా నియమితులైన దక్షిణ వార్డు అధ్యక్షులు
- మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్ ను ముంచెత్తిన అభిమానం.

**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, జూన్ 19** :దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన వార్డు అధ్యక్షులు సందడితో పూర్వవైభం తీసుకువచ్చారు. ఇదే మాదిరిగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకువస్తామని ముక్తకంఠంతో వారంతా వాసుపల్లికి కృతజ్ఞతలతో ముంచెత్తారు. 27 వార్డ్ సర్వేశ్వర రెడ్డి, 29 పీతల వాసు, 31 దొడ్డి బాపు ఆనంద్ 32 రాజా రెడ్డి, 34 తోట పద్మావ తి, 36 మహమ్మద్ షకీల్, 37 ఆకుల యెషు
37 వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 38 గురజారపు రవి, సౌత్ గ్రీవెన్స్ ప్రెసిడెంట్ మల్ల బుజ్జి భారీగా కార్యకర్తలతో హాజరై వాసుపల్లి కి జేజేలు పలికారు. ఆశీలమెట్ట కార్యాలయంలో వారంతా వాసుపల్లి గణేష్ కుమార్ ను ని కలిసి శాలువాలు గజమాలతో సత్కరించారు. అనం తరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి జగన్ ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుందన్నారు. గతంలో మాదిరిగా అసభ్యకర వ్యాఖ్యలు చేసే నోటి దురుసు నాయకులను పార్టీ నుండి ఇప్పటికే వైదొలిగార న్నారు. జగన్ 2.0లో జరిగిన తప్పులను సరిది ద్దుకొని సరి కొత్తగా ప్రజల పక్షాన నిలబడుతూ వైయస్సార్సీపి అండగా నిలవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త త్రికరణ శుద్ధితో పని చేయా లన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుల ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా మాధ్య మాల ద్వారా ఎండగట్టాలన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియపరుస్తూ ఎన్ని అక్రమ కైసులైన భరించి జగనన్న ముఖ్యమం త్రిని చేయడమే లక్ష్యంగా, పేదలకు మళ్ళీ రామ రాజ్యం అందించడానికి ఐక్యంగా కష్టపడాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు.



## ఉప్పలో ప్రపంచ సికిల్ సెల్ డే ర్యాలీ.





పెన్ పవర్ జూన్ 19 అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఉప్ప ప్రాంతీయ ఆసుపత్రి అవరణంలో ప్రపంచ సికిల్ సెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఉప్ప ఆసుపత్రి నుంచి. ఉప్ప గ్రామంలో సికిల్ సెల్ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఉప్ప గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి లో మానవహారం నిర్వహించి. గ్రామస్తులకు సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కల్పించారు ఉప్ప ఆసుపత్రి డాక్టర్ రేఖ మాట్లాడుతూ. 40 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరు సికెల్ సెల్ పరీక్ష చేయించుకోవాలని తద్వారా వ్యాధిని నివారించవచ్చు అని ఆమె అన్నారు అలాగే ఎవరైనా వ్యాధి గురైన ఉంటే. ప్రభుత్వం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని ఆమె అన్నారు. అలాగే వ్యాధి యొక్క లక్షణాలను ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఉప్ప ప్రాంతీయ ఆసుపత్రి హెచ్. వి. మరియు హెల్త్ సూపర్వైజర్. లు. ఏఎన్ఎంలు . సిహెచ్ఓలో. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## యోగాంధ్రను విజయవంతం చేసేందుకు అవగాహనకు ముందస్తు చర్యలు





విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,విజయనగరం, జూన్ 19. :అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జూన్ 21న జరగనున్నరాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం సాగర తీరంలో పెద్ద ఎత్తున చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అధికారులు మరియు ఇతర సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలపట్ల అవగాహన కల్పించేందుకు జూన్ 19న యోగాంధ్ర ట్రయల్ రన్ నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణలోఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఇన్చార్జుగా నియ మించే అధికారులు, భద్రత విధులు నిర్వహించే

పోలీసు అధికారులు, సిబ్బందికి వారు నిర్వ హించాల్సిన విధులు, బాధ్యతలు పట్ల అవగా హన కల్పించేందుకు ముందస్తుగాయోగాంధ్ర ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. విశాఖ ఐటి సెజ్ నుండి కాపుల ఉప్పాడ వరకు ఏర్పాటు చేసిన 59 కంపార్టుమెంట్లలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలు బస్సుల్లో ఏవిధంగా, ఏ రూట్ లో చేరుకోవాలి, వాహనాలను ఎక్కడపార్కింగు చేసుకోవాలి, బస్సులో ప్రయాణించిన ప్రజలు ఏ కంపార్టుమెంటుకు, ఎలా చేరుకోవాలన్న విషయాలు గురించి జిల్లా ఎస్పీ మరియు ఇతర అధికారులు ఆయా బస్సులు, కంపార్టుమెంటు ఇన్చార్జ్ అధికారులకు అవగాహన కల్పించారు.

యోగా కార్యక్రమం ముగిసిన తరువాత ప్రజలు తిరిగి పార్కింగు స్థలాలకు ఏవిధంగా చేరుకో వాలి, ఆయా బస్సులు ఏవిధంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలన్న విషయాలపట్ల అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండాపోలీసు అధికారులు, సిబ్బంది చేపట్టాల్సిన చర్యలు గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశం చేసారు. విజయనగరం నుండి 16 బస్సుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, లైజన్ అధికారులు సాధారణ ప్రయాణికుల వలే పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించి, గమ్య స్థానాలకు చేరుకోగా, వారితోపాటు జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు కూడా ఆయా బస్సుల్లో ప్రయాణించి, బస్సులను నిలిపే పార్కింగు స్థలాలు,యోగాలో పాల్గొనేం దుకు కేటాయించిన కంపార్టుమెంట్లును స్వయంగా పరిశీలించి, ఇన్చార్జ్ అధికారులకు ప్రత్యక్షంగా చూపడమైనదన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే 660 బస్సుల్లో జిల్లా నుండి ప్రజలు సముద్ర తీర ప్రాంతానికి రానున్నందున ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పని చేయాలని, ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, అధికారుల

సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ, వ్యవహరించాలని, నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులు, సిబ్బందిని

జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, జిల్లా కలెక్టరు డా.బి. ఆర్.అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఎపిఎస్పీ బెటాలియన్ ఐజిపి బి.రాజకుమారి, పలువురు రెవెన్యూ ఉన్నతాధికారులు మరి యు ఇతర పోలీసు అధికారులు కంపార్టుమెం ట్లును, పార్కింగు స్థలాలను స్వయంగా సంద ర్శించి, అక్కడ విధులు నిర్వహించేఅధికారులు,

సిబ్బందికి దిశా నిర్ధేశం చేసారు.

ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ ఐజిపి బి.రాజకు మారి, జిల్లా కలెక్టరు డా.బి.ఆర్. అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జీందల్, రెవెన్యూ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఎఆర్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ పి.సౌమ్య లత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యులకు ధన్యవాదాలు తెలిపిన బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్

- చింతపల్లి ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి విజ్ఞప్తి



చింతపల్లి,జూన్,పెన్ పవర్, 19:రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు బిసివై పార్టీ జిల్లా ఇంచార్జ్ అయిన కిల్లో రాజన్ చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన పిల్లలు సోనిమా, శాన్విలను చింతపల్లి హాస్పిటల్‌లో చేర్పించగా వైద్యులు సమర్థవంతంగా చికిత్స అందించి త్వరితగతిన ఆరోగ్యవంతులుగా చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన పేర్కొన్నారు: "ఏ చిన్న అనారోగ్యమైనా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. పసరు మందులు వాడకూడదు, అవి ప్రమాదకరం. రోగం ముదిరిన తర్వాత ఆసుపత్రికి తీసుకొచ్చినా ఉపయోగం ఉండదు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాయి. ప్రజలు అవగాహనతో ప్రభుత్వ వనరులను ఉపయోగించుకోవాలి. చిన్నపాటి ఆరోగ్య సమస్యలకు ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్లి డబ్బు వృధా చేయకండి."అన్నారు.

అదేవిధంగా, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతను రాజన్ హైలైట్ చేస్తూ, ప్రస్తుతం ఆసుపత్రిలో పలు ఖాళీ పోస్టులు ఉన్నాయని, వైద్యుల సంఖ్య తక్కువగా ఉండటంతో పేషెంట్లను నర్సీపట్నం లేదా విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు రిఫర్ చేయాల్సి వస్తోందని తెలిపారు. దీంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.ఆయన ప్రభుత్వం మరియు సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులను తక్షణమే స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇది అత్యవసరం అని ఆయన అన్నారు.

## జిసిసి చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత గొర్లె వీర వెంకట్



గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 19:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ చింతపల్లి మండలాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనను అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసారు.దసన్మానంగా దుస్సాలువుతో చైర్మన్‌ను గౌరవించిన గొర్లె వీర వెంకట్, ఈ సందర్భంగా జిసిసి సంబంధిత పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జిసిసి డిపోలలో నూతన పాలసీ అమలుపై పునఃపరిశీలన చేయాలని, ప్రజల అవసరాలు తీర్చేందుకు నూతన డిపోల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చైర్మన్‌కు వివరించి, స్థానిక సమస్యలపై స్పందించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## విశాఖ ఖ్యాతి ప్రపంచ వ్యాప్తి

### యోగాంధ్ర ద్వారా దేశ రాష్ట్ర కలల సాకారం చేద్దాం ఆరోగ్య ఆంధ్రగా తీర్చిదిద్దాం





స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 19: దేశ రాష్ట్ర ఔన్నత్యాన్ని చాటుతూ ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రగా తీర్చిదిద్దుతూ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి కలలను సాకారం చేస్తూ ప్రపంచ చరిత్రలో విశాఖ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేస్తూ ప్రజలు కలలు గన్నయోగాంధ్ర బృహత్తర కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ

జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన కనిగిరి శాసనసభ్యులు యోగాంధ్ర నియోజకవర్గ ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి మరియు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు 13వ వార్డు అన్నా క్యాంటీన్ వద్ద వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు.సచివాలయం సిబ్బంది ఆర్పీలు కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మరియు కనిగిరి శాసన సభ్యులు యోగాంధ్ర నియోజకవర్గ ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ,,సచివాలయ సిబ్బంది ఆర్పీలు కూటమి నాయకులు అందరూ కలిసి ప్రజలందరితో అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనేలా చేయాలని కోరారు.13వ వార్డుకు సంబంధించి ఎ 17, సి 37 కంపార్ట్మెంట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు10 వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు వార్డు కార్యదర్శి సురేష్ క్లస్టర్ ఇంచార్జ్ బాలస్వామి మహిళా అధ్యక్షురాలు రమణి తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకరాజు, బిసి సెల్ నాయకులు వడిసెల శ్రీను, ఆనందరావు, రమణ మూర్తి, ట్రావెల్ రాజు, ప్రసాద్,మణి, లక్ష్మి జ్యోతి,పైడిరాజు, కృష్ణ, బిజెపి నాయకులు కోటేశ్వరరావు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణపాడు- లాబెసు వంతెనకు నిధులు కేటాయింపు.

- నిర్మాణానికి నిధులుకేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు- రొబ్బా లోవరాజు.



గుమ్మలక్ష్మీపురం.జూన్ 19 పెన్ పవర్.పూర్ణపాడు- లాభేసు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి నా ధన్యవాదాలు

ట్రైబల్ రైట్స్ ఫోరం (టి ఆర్ ఎఫ్ )రాష్ట్ర అధ్యక్షులు. రొబ్బ లోవరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం కొమరాడ మండలానికి సంబంధించి నాగావళి నదికి ఒకవైపు ఉన్న సుమారు 11 గ్రామపంచాయతీలు.మండల కేంద్రానికి చేరుకోవాలంటే కురుపం.పార్వతిపురం.మీదగా 80 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి ఉంటుంది. అనేక సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో నది మీదగా ప్రయాణం చేసి అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది.అంతేగాక దశాబ్దాలు నాటి ప్రజల కల ఇది అని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో వంతెన పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు మరియు,పవన కళ్యాణ్ హామీ ఇవ్వడం జరిగింది. అలాగే కురుపాం శాసన సభ్యులు %ా% ప్రభుత్వం విప్ తోయిక జగదీశ్వరి కృషి ఫలితంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయం అని రబ్బ లవ రాజు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఆ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.అని ఆయన అన్నారు. ఈ వంతెన పనులు వెంటనే పనులు మొదలుపెట్టి ఈ ప్రాంత ప్రజల కల నెరవేరుస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకు కోరుచున్నాము. అని అన్నారు.

## సమస్యలు కు నిలయంగా మారిన చిలకలదోన ఎస్సీ కాలనీ ఎంపీపీ పాఠశాల



గాజువాక:పెన్ పవర్, జూన్ 19:

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం కేంద్రంలో చిలకల డోనా గ్రామం నందు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల సమస్యలు నిలయంగా మారడం జరిగిందని ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ ఆర్ పి యస్ ఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది మాట్లాడుతు చిలకళడొనా గ్రామ ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించి కొత్తగా వచ్చినటువంటి హెచ్ఎం మేడం ని అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది మేము విచారణ చేసుకోగా అక్కడ ఉన్నటువంటి సమస్యలు విద్యార్థులను మరుగుదొడ్లు ఉన్న కూడా విద్యార్థులుముళ్ళ కంపల్ లోకి పంపించడం దారుణమని విద్యార్థులు ముండ్ల కంపల్లోకి వెళ్లడం వలన వారికి విషకరమైనటువంటి వారికి హాని తల పెడితే దానికి బాధ్యులు ఎవరని వారు హెచ్ఎం ను ప్రశ్నించారు గతంలో ఉన్నటువంటి హెచ్ఎం కి చెప్పినా కూడా వారు పట్టించుకోకపోవడం జరిగిందని మీరైనా పట్టించుకోని విద్యార్థుల బాగోగులు చూడాలని హెచ్చరించడం జరిగింది అదేవిధంగా అక్కడ పనిచేస్తున్నటువంటి వంట ఏజెన్సీలు ప్రభుత్వం చెప్పినటువంటి నియమ నిబంధనల కు విరుద్ధంగా కట్టెలతో వంట చేయడం జరుగుతుంది కట్టెలతో వంట చేయడం వలన పక్కనే ఉన్నటువంటి విద్యార్థులకు పొగ తగలడంతో వారు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని అదేవిధంగా వంట ఏజెన్సీ ఆన్లైన్లో ఎవరైతే పేర్లు ఉన్నాయో వారు మాత్రమే వంట ఉండడానికి అర్హులు కానీ దీనికి భిన్నంగా ఎంఈఓ హెచ్ఎం పరిగణలోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియుపాఠశాల పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ముళ్ళకంపలను తొలగించాలని వారు కోరారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు దారి తీస్తామని వారు హెచ్చరించారు.

## శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 19 :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదా యశాఖ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నం నందు తేది జూన్ 26 గురువారం నుండి జులై 7 సోమవారం వరకు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ గారు రథయాత్ర గోడ పత్రికను గురువారం సాయం త్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారికి ఎమ్మెల్యే రథయాత్రలో అన్నీ సదుపాయాలు కల్పించి భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా సూచనలు చేస్తూ, ఈ మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగేందుకు తాము కూడా సహకరిస్తామని తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహ ణాధికారి రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు జగన్నాధాచార్యులు, స్థానిక జనసేన, బిజెపి , టీడీపీ.నాయకులు పాల్గొన్నారు..



## 'థగ్ లైఫ్'కు మేం సపోర్ట్ చేస్తాం.. సుప్రీంకు తెలిపిన కర్ణాటక ప్రభుత్వం




హైదరాబాద్ పెన్ పవర్: తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ నటించి, నిర్మించిన రీసెంట్ మూవీ 'థగ్ లైఫ్'. ఈ మూవీని కర్ణాటకలోని థియేటర్లలో ప్రదర్శించకపోవడంపై సుప్రీంకోర్టు.. కర్ణాటక ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించిన విషయం తెలిసిందే. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని సూచించినందుకు కర్ణాటక హైకోర్టును కూడా తప్పుబట్టింది. సెన్సార్ బోర్డు అనుమతి పొందిన ఏ సినిమానైనా రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేయాల్సిందేనని జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంపై కర్నాటక ప్రభుత్వం స్పందన తెలపాలని ఆదేశిస్తూ.. ఒక రోజు టైం ఇచ్చింది. నేడు గురువారం (జూన్19న) 'థగ్ లైఫ్' అనధికారిక బ్యాన్‌కు సంబంధించిన పిల్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్?లతో కూడిన ధర్మాసనం ఈ వివాదాన్ని నేడు ముగించింది. థగ్ లైఫ్ స్క్రీనింగ్‌కు ఎట్టకేలకు రక్షణ కల్పిస్తామని కర్ణాటక ప్రభుత్వం నుంచి హామీ లభించింది. ఈమేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం నేడు సుప్రీంకోర్టుకు వెల్లడించింది. దీంతో థగ్ లైఫ్ కన్నడ నాట ఎలాంటి రెస్పాన్స్ దక్కించుకుంటుందో అనే ఆసక్తి నెలకొంది. మధ్యాహ్నం కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలిస్తూ.. సినిమా రిలీజ్ పై నెలకొన్న బెదిరింపులను, అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడం మీ బాధ్యత అని సూచనలు ఇచ్చింది. తరచూ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పలు సంఘాలు ఆందోళనలు చేయడంతో కళాసృష్టి నిలిచిపోతోందని గుర్తుచేసింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ డిమాండ్? చేస్తూ హైకోర్టు ఇటీవల చేసిన వ్యాఖ్యలను కూడా సుప్రీం విమర్శించింది.

**అసలేం జరిగిందంటే:**

'థగ్ లైఫ్'మూవీ జూన్ 5న కర్ణాటకలో విడుదల కావాల్సి ఉంది. కానీ కన్నడ భాష "తమిళం నుండి పుట్టింది" అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యతో వివాదంలో చిక్కుకుంది. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్య, ముఖ్యంగా కన్నడ అనుకూల వర్గాలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. పలు సంఘాలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. కానీ కమల్ హాసన్ దానికి అంగీకరించలేదు. తన వ్యాఖ్యను తప్పుగా అర్థం చేసుకున్నారని మరియు తాను కన్నడ భాషను గౌరవిస్తానని ఆయన అన్నారు. హైకోర్టు కూడా కమల్ కామెంట్స్ ను తప్పుబడుతూ.. క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేసింది.
ఇక కర్ణాటక ప్రభుత్వం'థగ్ లైఫ్'మూవీ బ్యాన్ చేయడంపై కమల్ హాసన్ సుప్రీంకోర్టు వెళ్లాడు. ఈ మూవీ స్క్రీనింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని.. బెంగళూరుకు చెందిన ఎం.మహేష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీం కోర్టు కర్ణాటక ప్రభుత్వాన్ని మందలిస్తూ.. రిలీజ్ కు పర్మిషన్ ఇచ్చింది.

## మిస్సైల్లను చూసాం.. చావు ఖాయం అనుకున్నాం.. ఇరాన్ విధ్వంసంపై ఇండియన్ స్టూడెంట్స్ రియాక్షన్..



హైదరాబాద్ పెన్ పవర్: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ముదురుతున్న క్రమంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధులో భాగంగా తొలివిడత 110 మంది భారతీయ భారతీయ విద్యార్థులు ఇండియాకు తిరిగొచ్చిన సంగతి తెలిసిందే. గురువారం ( జూన్ 19 ) తెల్లవారుజామున దేశ రాజధాని ఢిల్లీలో ల్యాండ్ అయిన ఈ విమానంలో విద్యార్థులు క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఇరాన్ లో తమ భయానక అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఆకాశంలో మిస్సైళ్ళను చూశామని.. పరిసర ప్రాంతాల్లో బాంబుల శబ్దం విని వణికిపోయామని అన్నారు. చావు ఖాయమని అనుకున్నామని.. ఆ విధ్వంసాన్ని తలచుకుంటే ఇప్పటికీ భయంతో వణుకుపుడుతోందని అన్నారు స్టూడెంట్స్. క్షిపణులను కళ్లారా చూశామని.. బాంబు శబ్దాలు విని వణికిపోయామని అన్నారు. దాడుల సమయంలో తాము ఉన్న బిల్డింగులు కూడా కదిలాయని అన్నారు స్టూడెంట్స్. ఈ పరిస్థితి ఏ ఒక్కరికి రాకూడదని అన్నారు. ఇండియాకు తిరిగి వస్తామో లేదోనని బయపడ్డామని అన్నారు. ఇరాన్ లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. తమను త్వరగా ఇండియాకు తీసుకొచ్చిన భారత ప్రభుత్వానికి, ఇండియన్ ఎంబసీకి రుణపడి ఉంటామని అన్నారు స్టూడెంట్స్.ఇదిలా ఉండగా.. ఇరాన్ అణ్వాయుధ దేశంగా మారేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? స్పష్టం చేశారు. ఈ విషయంలో మొండిపట్టుదల వీడి సరెండర్ కావాలని ఇరాన్ సుప్రీం లీడర్? అయతుల్లా అలీ ఖమేనిని హెచ్చరించారు. బేషరతుగా లొంగిపోయి అణ్వాయుధాలు తయారుచేయబోమని ఒప్పందం కుదుర్చుకోవాలని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలంటే అణ్వాయుధాల గురించి మర్చిపోవాల్సిందేనన్నారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, ఆయనను వెతికి మరీ చంపగలమని ట్రూత్ సోషల్?లో ట్రంప్ పేర్కొన్నారు. ఖమేనీ మొండి వైఖరికి ఇరాన్ ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని చెప్పారు. టెహ్రాన్? లో మరింత తీవ్ర దాడులు జరుగుతాయని, ఆ ప్రాంతాన్ని వదిలి దూరంగా వెళ్లిపోవాలని ఇరాన్ ప్రజలకు ట్రంప్ సూచించారు.

## విడాకులకు బ్రేక్: కుదిరిన పాకెట్ మనీ అగ్రిమెంట్, నెలకు రూ.15వేలు..!

హైదరాబాద్ పెన్ పవర్: ఈ రోజుల్లో యువతకు సహనం చాలా తక్కువగా ఉంటోంది. అందుకే పెళ్లైన కొన్ని నెలలకే వారి జీవితాల్లో కలహాలు ఏర్పడుతూ కాపురం చేయలేమంటూ విడిపోతున్నారు. ఇంట్లో తల్లిదండ్రుల నుంచి కోర్టులు వరకు జంటలు విడిపోకుండా వారికి కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రమే వివాహ సంబంధాలను కాపాడగలుగుతున్నారు. అయితే ఇటీవల అర్థాంతరంగా ముగియాల్సిన ఒక ప్రేమ జంట వైవాహిక జీవితాన్ని వారు తిరిగికొనసాగించటానికి అంగీకరించటంపై సుప్రీం కోర్టు కూడా సంతోషం వ్యక్తం చేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో ముంబై, జౌన్ పూర్ ప్రాంతాలకు చెందిన ప్రేమ జంట వివాహం చేసుకుంది. అంతే పెళ్లైన నాలుగు నెలలకే వారి కాపురంలో వచ్చిన కలహాలు వారిని విడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో వారు ఒకరిపై మరొకరు కేసులు కూడా పెట్టుకున్నారు. చివరికి వ్యవహారం సుప్రీం కోర్టు దాకా వెళ్లింది. వారి కేసు విన్న న్యాయమూర్తి కూడా వారిద్దరు కలిసుండటం కష్టమని అర్థం చేసుకున్నారు. కేసును సాగతీయటం కంటే ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోవటం మంచిదని సూచించారు.అయితే కేసును మధ్యవర్తిత్వానికి పంపిన కొన్ని నెలలకే ఆశ్చర్యకరమైన అంగీకారం వారిద్దరి నుంచి రావటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈసారి విడాకులకు బదులు వారిద్దరూ అంగీకరించిన ఒక అగ్రిమెంట్ కోర్టు ముందుకు వచ్చింది. అగ్రిమెంట్ ప్రకారం భర్త ప్రతినెల భార్యకు ఖర్చులకోసం రూ.15వేల యూపీఐ పేమెంట్ చేసేందుకు అంగీకరించారు. అలాగే ఇంటి పని, వంట పని




చేసేందుకు సహాయకురాలిని ఏర్పాటుకు కూడా వారు అంగీకరించారు. ఇదే క్రమంలో ఇద్దరి ఫ్యామిలీలు జంటను సంతోషంగా ఉంచేందుకు వారికి ఏకాంత సమయాన్ని అందించాలని, వారి మధ్య బంధం బలపడేందుకు అది దోహదపడుతుందని భావించారు.
అలాగే ఇప్పటి వరకు ఒకరిపై మరొకరు పెట్టుకున్న అన్ని కేసులను వెనక్కి తీసుకోవాలని, ఇప్పటి వరకు జరిగినదంతా మరచిపోయి ముందుకు సాగాలని ఇరు కుటుంబాలు నిర్ణయించాయి.

మొత్తానికి విడాకుల వరకు వెళ్లిన ప్రేమ జంట వైవాహిక జీవితం చివరికి వారు కూర్చుని మాట్లాడుకోవటం వల్ల తిరిగి చిగురించింది. వారి బంధం బలపడేందుకు కుటుంబం కూడా సహకారం అందించటానికి ముందుకు రావటం సమస్యను సులువుగా పరిష్కరించగలిగింది. జంట తీసుకున్న నిర్ణయంపై జస్టిస్ పార్థివాలా బెంచ్ కూడా హర్షం వ్యక్తం చేసింది.

## ఆ వ్యాపారంపై రూ.8వేల కోట్లు కుమ్మరిస్తున్న అంబానీ.. పీక్స్‌కి పోటీ..

హైదరాబాద్ పెన్ పవర్: దేశంలోనే కాక ఆసియాలో అత్యంత సంపన్న వ్యాపావేత్తగా కొనసాగుతున్న ముఖేష్ అంబానీ ఏదైనా వ్యాపారంలోకి అడుగుపెట్టాడంటే తన వ్యూహాలతో కంపెనీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తారు. టెలికాం నుంచి బెవరేజెస్ వరకు అన్ని రంగాల్లో ఆయన ప్రయాణాన్ని చూస్తే మనకు ఈ విషయం అర్థం అవుతుంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొజక్ట్స్ కింద ఉన్న ఎఫ్ఎంసీజీ కంపెనీ రిలయన్స్ రిటైల్ వెంచర్. అయితే రానున్న 12 నుంచి 15 నెలల కాలంలో రిలయన్స్ తన శీతల పానీయాల వ్యాపారాన్ని విస్తరించేందుకు దాదాపు రూ.8వేల కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా కొత్తగా 12 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్లు, కో ప్యాకేజింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ చర్యలు కోకాకోలా, పెప్సికో వంటి విదేశీ కంపెనీలకు భారత మార్కెట్లో గట్టి పోటీని ఇవ్వగలదని రిలయన్స్ భావిస్తోంది. కంపెనీ ఈ ఏడాది ప్రారంభంలో గౌహతిలో జెరిచో ఫుడ్స్ అండ్ బెవరేజెస్ సంస్థతో ఉత్పత్తి కోసం జతకట్టింది, అలాగే బీహార్ లో మరో ప్లాంట్ ఏర్పాటు జరుగుతోంది. ఇదే తరహాలో భాగస్వామ్యాల ద్వారా ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాని రిలయన్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత ఎఫ్ఎంసీజీ రంగంలో శీతలపానీయాలపై రిలయన్స్ భారీగా బెచ్ వేస్తోంది. క్యాంపా కోలా బ్రాండ్ కొనుగోలు తర్వాత దానిని వేగంగా




విస్తరించేందుకు అంబానీ ప్రయత్నిస్తున్నారు. సరసమైన ధరలకు శీతలపానీయాలను మార్కెట్లోకి కంపెనీ విడుదల చేయటం పెద్ద పోటీని ప్రేరేపించింది. ప్రస్తుతం శీతలపానీయాల వ్యాపారం కింద రిలయన్స్ క్యాంపా కోలా, సోస్యో, స్పిన్నర్, రస్కిక్, ఇండిపెండెన్స్ బ్రాండ్ల కింద వివిధ ఉత్పత్తులను విక్రయిస్తోంది. ప్రస్తుతం కంపెనీ 18 పానీయ ఉత్పత్తి కేంద్రాలను కలిగి ఉంది. విదేశాలకు కూడా క్యాంపా ఉత్పత్తులను విస్తరించిన రిలయన్స్, శ్రీలంకలో ముత్తయ్య మురళీదరన్ తో జతకట్టి స్పోర్ట్స్ డ్రింక్ స్పిన్నర్ ను రూ.10కి విక్రయించేందుకు ప్రయత్నిస్తోంది. అలాగే అనేక అరబ్ దేశాలకు సైతం ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ శీతలపానీయం క్యాంపా కోలా రూ.వెయ్యి కోట్ల వ్యాపారం చేయగా.. ఇండిపెండెన్స్ కూడా రూ.వెయ్యి కోట్ల రెవెన్యూ జనరేట్ చేసింది. దేశంలో ముందుగానే వచ్చిన రుతుపవనాలు ఈ ఏడాది పీక్ సమ్మర్ సేల్స్ ని దెబ్బతీశాయి.

## ఒళ్లు గగుర్లుపొడిచే సీన్..ప్యాంట్లో దాచి 104 పాములు అక్రమరవాణా..బార్డర్‌లో చిక్కిన స్నేక్స్ స్మగ్లర్

హైదరాబాద్ పెన్ పవర్: పామును చూస్తేనే అంతదూరం ఎగిరి దుంకుతాం..మరి దగ్గరగా వస్తే భయంతో పరుగులు పెడతాం..అలాంటిది ఓ వ్యక్తి పాములను ప్యాంట్లో పెట్టుకుని వందల కిలోమీటర్లు ప్రయాణించి సరిహద్దులు దాటేందుకు యత్నించాడు. అతడి ప్యాంట్లో ఉన్న కుప్పలుకుప్పలుగా ఉన్న పాములను చూసి అధికారులంతా షాక్ అయ్యారు. వైల్డ్ లైఫ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న వ్యక్తిని చైనా,హాంకాంగ్ బార్డర్ లో అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హాంకాంగ్ నుంచి చైనాకు పాములను అక్రమ రవాణా చేస్తున్న ఓ వ్యక్తి హాంకాంగ్,షెంజెన్ బార్టర్లో కస్టమ్స్ అధికారులు చిక్కాడు. తనిఖీ లసమయంలో స్మగ్లర్ ప్యాంట్లో దాచిన డ్రాస్ట్రింగ్ బ్యాగుల్లో దాచి పెట్టిన పాములను షాక్ అయ్యారు. ఈ బ్యాగుల్లో దాదాపు 104 వివిధ రకాల జాతులకు చెందిన పాములున్నాయి. దీంతో వన్యప్రాణుల అక్రమ రవాణాపై ఆందోళన, చైనా బయోసెక్యూరిటీపై అనుమానాలు వ్యక్తం చేశారు అధికారులు.

హాంకాంగ్ నుంచి చైనాకు 100కు పైగా పాములను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని చైనా కస్టమ్స్ అధికారులు




పట్టుకున్నారు. చైనా కస్టమ్స్ అథారిటీ ప్రకారం ..స్మగ్లర్ల ప్యాంట్లో పాములతో కూడిన సంచులు బయటపడ్డాయి. వివిధ రకాల ఆకారం, పరిమాణం,రంగులో ఉన్న పాములు ఆ వ్యక్తి ప్యాంటులో బయటపడ్డాయి. 100పాములను అక్రమంగా రవాణాచేస్తూ వ్యక్తి పట్టుబడటంతో వన్యప్రాణుల అక్రమరవాణాపై ఆందోళన లేవనెత్తిప్పటికీ..వివిధ రకాల జాతుల పాములు పట్టుబడటంతో ఈ ఘటన ఆసక్తి రేకెత్తించింది. జంతువుల అక్రమ రవాణాకు కేంద్రంగా ఉన్న హాంకాంగ్ వన్యప్రాణుల అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి కొన్నేళ్లుగా ప్రయత్నాలుచేస్తోంది. చైనా కఠినమైన బయోసెక్యూరిటీ రూల్స్ అమలు చేస్తోంది. అనుమతి లేకుండా స్థానికేతర జాతుల దిగుమతిని నిషేధించింది. కస్టమ్స్ అథారిటీ చెప్పిన వివరాల ప్రకారం చట్టాలను ఉల్లంఘించేవారి పై చట్టపరమైన చర్యలు అమలు చేస్తోంది. అయితే 104 పాములు ప్యాంట్లో దాచుకొని స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తికి ఏ శిక్ష పడిందో ఇంకా తెలియలేదు.

## రెండు తలలు, మూడు కళ్లు..వింత ఆవుదూడ జననం..పూజలు చేస్తున్న జనం

హైదరాబాద్ పెన్ పవర్: వింత ఆవుదూడ జననం..రెండు తలలు, మూడు కళ్లు..భగవంతుని మహిమ, స్వరూపం అని ప్రజలు పూజలు..అద్భుతమైన వింత దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల వారు వస్తున్నారు. ఈ అరుదైన ఘటన యూపీలోని భాగ్ ఫత్ జిల్లాలో చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పత్‌లోని తిక్రి గ్రామంలో రెండు తలలతో ఓ దూడ జన్మించింది. ఆ దూడకు 2 తలలు ,3 కళ్ళు ఉన్నాయి. ప్రస్తుతం అది ఆరోగ్యంగా ఉంది. బాగ్‌పత్ చుట్టుపక్కల స్థానికులు ,ప్రజలు ఈ వింత దృశ్యాన్ని చూడటానికి తండోపతండాలుగా వచ్చారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూన్ 18న ఈ వింత ఆవుదూడ జన్మించింది..స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల వారు దీనిని ఓ మహిమగా చూస్తున్నారు.. దూడను దేవుని ఆశీర్వాదంగా పూజిస్తున్నారు. కొందరు ఆ దూడకు కానుకలు కూడా పెట్టి వెళ్తున్నారని ఆవు యజమాని చెప్పారు. రెండు తలల దూడ జననం ఇప్పుడు తిక్రి లో చర్చనీయాంశంగా మారింది. నేలపై వింత దూడ ..దాని చుట్టూ చాలా మంది జనం గుమికూడిన ఫొటోలు వీడియోలు ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తున్నాయి. సందర్శకులు దీనిని ప్రకృతి అద్భుతంగా చెప్పుకుంటున్నారు. రెండు తలల ఆవుదూడ జననంతో ఆ గ్రామంలో కొత్త సందడి నెలకొంది. రెండు తలల దూడ: వైద్యులేమంటున్నారంటే.. పశువైద్య వర్గాల సమాచారం ప్రకారం..దీనిని రెండు తలల ఆవు, లేదా పాలీసెఫాలీ దూడ అని కూడా పిలుస్తారు. ఇది రెండు తలలతో జన్మించిన జంతువు. ఇది అరుదైన పుట్టుక. పిండం అసంపూర్ణంగా విడిపోవడం లేదా రెండు పిండాల కలయిక కారణంగా సంభవిస్తుంది. ఈ పరిస్థితి ఉన్న చాలా దూడలు చనిపోయి జన్మించినప్పటికీ, కొన్ని స్వల్ప కాలం



జీవించగలవని పశువైద్యులు చెబుతున్నారు

**గతంలో ఇలాంటి ఘటనలు..**

భారత్ తో సహా ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి. ఇటీవల సెప్టెంబర్ 2024లో మంగళూరులోని కిన్నిగోలి ప్రాంతానికి చెందిన జయరామ్ జోగి తన ఆవు రెండు తలలు కలిగిన దూడకు జన్మనిచ్చిందని రిపోర్టులు చెబుతున్నాయి.

# అలా అయితే పవన్‌తో రౌడీ పోటీపడాల్సిందే?

టాలీవుడ్ నుంచి త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతున్న క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ హరి హర వీరమల్లు, కింగ్ డమ్. పవన్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న %-%హరి హర వీరమల్లు%-% ఆయన నటిస్తున్న తొలి ప్యాన్ ఇండియా మూవీ, అలాగే పవన్ నటిస్తున్న తొలి పీరియాడిక్ ఫిల్మ్. ఈ మూవీ గత కొంత కాలంగా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

జనవరి 14, 2022న ముందు ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ అది కుదరలేదు. అప్పటి నుంచి ఈ సినిమా రిలీజ్ నిరవదికంగా వాయిదా పడుతూ వస్తోంది. జూన్ 12న ఫైనల్‌గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అది కూడా వాయిదాపడింది. ఇప్పుడు కొత్త డేట్ వినిపిస్తోంది. ఈ మూవీని జూలై 18న రిలజ్ చేస్తారని, లేదా జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక ఇదే తరహాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా మూవీ -కింగ్‌డమ్ - వరుసగా వాయిదాపడుతూ వస్తోంది. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై విజయ్ దేవరకొండ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. -లైగం - ఫ్లాపుతో కొత నిరాశకు గురైనా ఈ సినిమాతో మళ్లీ బౌన్స్ బ్యాక్ కావాలనే గట్టి నమ్మకంతో ఉన్నాడు. అయితే వివిధ కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వరుసగా పోస్ట్ పోన్ అవుతూ అందిరిని షాక్‌కు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీని జూలై 25న మేకర్స్ రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. %-%హరి హర వీరమల్లు - జూలై 18న వస్తే ఓకే కానీ అదే జూలై 25న థియేటర్లలోకి వస్తేనే అసలు సమస్య మొదలవుతుందని, అది -కింగ్‌డమ్ -కు తీవ్ర ఇబ్బందిని కలిగించి వసూళ్లపై ప్రభావాన్ని చూపుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. వారం గ్యాప్‌తో రెండు భారీ సినిమాలు రిలీజ్ కావడం కూడా బాక్సాఫీస్ ని ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో ఇరు సినిమాల మేకర్స్ ఆలోచించుకుంటే మంచిదని అభిమానులు కోరుకుంటున్నారు.



ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది







అలియా భట్ కేన్స్ 2025లో గూచీ చీర మరియు పాత హాలీవుడ్ శోభను చంపింది

## నేడు ఇండియా, ఇంగ్లాండ్ తొలి టెస్ట్.. లైవ్ స్ట్రీమింగ్, టైమింగ్స్, షెడ్యూల్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025-2027 లో భాగంగా టీమిండియా తొలి సవాలుకు సిద్ధమవుతుంది. ఇంగ్లాండ్ తో వారి గడ్డపై తొలి సిరీస్ రూపంలోనే భారత్ కు కఠిన సవాలు ఎదురు కానుంది. శుక్రవారం (జూన్ 20) నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు ఇరు జట్లు ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగుతున్నాయి. ఈ సిరీస్ లో ఆతిథ్య ఇంగ్లాండ్ క్లియర్ ఫేవరేట్ గా కనిపిస్తుంది. అదే సమయంలో భారత్ కుర్రాళ్లతో ఎలా ఆడుతుందో ఆసక్తికరంగా మారింది.

ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ కూడా ఇవ్వలేరని మాజీలు జోస్యం చెబుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

**లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?**

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. సోనీ స్పోర్ట్స్ 1, సోనీ స్పోర్ట్స్ 5, సోనీ స్పోర్ట్స్ 3 (హిందీ), సోనీ స్పోర్ట్స్ 4 (తమిళం, తెలుగు) మ్యాచ్ లను ఎంజాయ్ చేయొచ్చు. ఇక ఆన్ లైన్ లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ఇటీవలే ఐపీఎల్ 2025 హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**టీవీ ప్రసారం: సోనీ స్పోర్ట్స్ 1, సోనీ స్పోర్ట్స్ 5, సోనీ స్పోర్ట్స్ 3 (హిందీ), సోనీ స్పోర్ట్స్ 4 (తమిళం, తెలుగు)**

ఆన్‌లైన్ స్ట్రీమింగ్: జియో హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్ ( https://www.jiohotstar.com/ ) లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది .

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ జట్టు:**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఓల్లీ పోప్, జో రూట్, జామీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**

1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్
4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్

## కోహ్లీ, రోహిత్‌లు లేకపోతేనే మంచిది.. వారి బ్యాటింగ్ ఘోరం: ఇర్ఫాన్ పఠాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం (జూన్ 20) నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్ లో ఆతిథ్య ఇంగ్లాండ్ క్లియర్ ఫేవరేట్ గా కనిపిస్తుంది. మరోవైపు కుర్రాళ్లతో నిండిన భారత జట్టు ఎలా రాణిస్తారో ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ లోని పిచ్ లు భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. యువ కెప్టెన్ శుభమాన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ కు షాక్ ఇవ్వాలని భారత్ భావిస్తుంది. మరోవైపు ఇంగ్లాండ్ మాత్రం సొంతగడ్డపై భారత్ ను చిత్తు చేయాలని భావిస్తుంది. అనుభవజ్ఞులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత జట్టు బలహీనంగా కనిపిస్తుంది. ఇంగ్లాండ్ తో సిరీస్ కు ముందే రోహిత్, విరాట్ ఇద్దరూ కూడా టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పారు. దీంతో ఇంగ్లాండ్ పై భారత్ ఘోరంగా ఓడిపోతుందని ఇప్పటికే చాలామంది మాజీలు జోస్యం చెప్పారు. అయితే టీమిండియా మాజీఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ మాత్రం రోహిత్, కోహ్లీ లేని కనిపించదని తన భిప్రాయాన్ని తెలిపాడు."రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడం వల్ల భారత జట్టు ఓడిపోతుందని చాలా మంది అనుకుంటున్నారు. కానీ వారిద్దరి లేని లోటు జట్టుపై పడదని నేను నమ్ముతున్నాను. గత ఏడాదిన్నర కాలంగా వారి ఆట ఘోరంగా ఉంది. వారి నుంచి మంచి ప్రదర్శనలు మిస్ అయ్యాయి. ఇద్దరూ బిగ్ ప్లేయర్స్. కానీ పర్ఫార్మెన్స్ బాగా లేదు. జట్టులో ఒక కొత్త ప్లేయర్ 20-25 సగటున పరుగులు చేస్తే అతను కోహ్లీ లేని లోటు తీర్చినట్టే. ఇటీవలే కాలంలో కోహ్లీ తొలి ఇన్నింగ్స్ లో కేవలం 15 పరుగుల చొప్పున మాత్రమే పరుగులు చేశాడు".అని ఇర్ఫాన్ పఠాన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోలో అన్నాడు. ఈ సందర్భంగా కరుణ్ నాయర్ పై ప్రశంసలు కురిపించాడు. " నా అభిప్రాయం ప్రకారం, కరుణ్ నాయర్‌ను ఆడించడం మంచి ఎంపిక. ఎందుకంటే అతను అంతర్జాతీయ క్రికెట్ ఆడి ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో గొప్ప ఫామ్‌లో కనిపించాడు. ప్రస్తుత ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే సాయి సుదర్శన్ ముందుండవచ్చు. కానీ అది వైట్-బాల్ క్రికెట్‌లో. కరుణ్ నాయర్ రెడ్-బాల్ క్రికెట్‌లో క్రమం తప్పకుండా ప్రదర్శన ఇచ్చాడు" అని పఠాన్ గుర్తు చేశాడు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com